

మృతిచెందిన మాధవి

కూతురు వద్దనుకుంటే తల్లి లేకుండా పోయింది..!

జనంలో ఇంకా మార్పు రాలేదు. కొడుకులకు దీటుగా, ఆ మాటకొస్తే.. కొడుకులకు మించి కూతుళ్లు దూసుకుపోతున్నా.. ఆమెపట్ల ఇంకా వివక్ష కొనసాగుతోంది. వారసుడు కావాలి అనే యావలో.. కూతురు అని తెలియగానే గర్భంలోనే ప్రాణం తీస్తున్నారు. లింగ నిర్ధారణ నేరమని తెలిసినా.. కాసులకు కక్కుర్తిపడి కొన్ని స్కానింగ్ సెంటర్లలో చెప్పేస్తున్నారు. భ్రూణ హత్యలకు పరోక్షంగా సహకరిస్తున్నారు. అలాంటి ఘటనే గుంతకల్లులో జరిగింది. కడుపులో ఉన్న నాలుగు నెలల పిండాన్ని చిదిమేశారు. అధిక రక్తస్రావం కావడంతో తల్లి ప్రాణాలు కూడా గాలిలో కలిసిపోయాయి. గుంతకల్లు పట్టణంలోని కథల వీధిలో ఓ ఏఎన్ఎం ఇంట్లో అబార్షన్ వికటించి.. మాధవి(28) అనే మహిళ శుక్రవారం మృతి చెందారు.

ఇదీ జరిగింది..

వజ్రకరూరుకు చెందిన మాధవికి విడపనకల్లు మండలం చీకలగుర్కికి చెందిన వెంకటేష్‌తో ఎనిమిదేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. ఆమె ప్రస్తుతం నాలుగు నెలల గర్భిణి. కొన్ని రోజుల క్రితం కుటుంబ సభ్యులు నంద్యాల జిల్లా డోన్‌లో మాధవికి స్కానింగ్ చేయించారు. గర్భంలో ఉన్నది ఆడపిల్ల అని అక్కడ చెప్పారు. దీంతో వారు కూతురు వద్దనుకున్నారు. రెండు రోజుల క్రితం మాధవి, ఆమె భర్త వెంకటేష్.. ఇద్దరి కుటుంబ సభ్యులు కలసి గుంతకల్లు పట్టణంలోని కథల వీధిలో ఉన్న ఓ ఏఎన్ఎంను కలిశారు. ఏఎన్ఎం తల్లి శుక్రవారం ఉదయం అబార్షన్ చేసింది. మధ్యాహ్నానికి మాధవికి తీవ్ర రక్తస్రావం జరిగింది. దీంతో ఆమెను చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కోలుకోలేక మాధవి మృతిచెందారు. కుటుంబ సభ్యులు మృతదేహాన్ని చీకలగుర్కికి తీసుకెళ్లారు. ఆసుపత్రి సిబ్బంది టూటౌన్ పోలీసులకు సమాచారం అందించారు.

\- గుంతకల్లు టౌన్

ఇక సమరమే..!



ప్రధాన ప్రత్యర్థుల నామినేషన్లు ఓకే..

- ప్రచార ఉధృతికి సిద్ధమైన టీడీపీ కూటమి
- ఏం చెప్పాలో తెలియక వైసీపీలో నైరాశ్యం
- ప్రజల్లోకి చొచ్చుకుపోయిన సూపర్ సిక్స్ పథకాలు
- ఏం చేస్తారో ఇంకా చెప్పని సీఎం జగన్



నామినేషన్ల పరిశీలనకు హాజరైన నాయకులు

అనంతపురం, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికల తొలి అంకం దాదాపుగా ముగిసినట్లే. నామినేషన్ల పరిశీలన శుక్రవారం పూర్తయింది. జిల్లాలోని 8 అసెంబ్లీ నియోజకవర్గాల్లో తలపడుతున్న టీడీపీ కూటమి, అధికార వైసీపీ అభ్యర్థుల నామినేషన్లన్నీ సరిగ్గానే ఉన్నట్లు రిటర్నింగ్ అధికారులు ఆమోద ముద్ర వేశారు. దీంతో అభ్యర్థులు ఊపిరి పీల్చుకున్నారు. సార్వత్రిక ఎన్నికల పోలింగ్ మే 13న జరగనుంది. ఇక కదన రంగంలోకి దూకేందుకు అభ్యర్థులు సన్నద్ధమయ్యారు. క్షేత్రస్థాయిలో ప్రచారానికి పక్షం రోజులే గడువు ఉంది. కూటమి అభ్యర్థులు, అధికార వైసీపీ అభ్యర్థులు ప్రచారం వేగం పెంచేందుకు సమాయత్తమయ్యారు. కూటమి టీడీపీ అభ్యర్థులు వైసీపీ ఐదేళ్ల అరాచక పాలన, అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలు, భూకబ్జాలను ఎండగడుతూ, తమ పార్టీ అధినేత చంద్రబాబు విడుదల చేసిన సూపర్‌సిక్స్ పథకాలను వివరిస్తూ... ప్రజల్లో చైతన్యం నింపుతున్నారు. ఇలా ఓట్లను అభ్యర్థించడమే ప్రధాన అజెండాగా ప్రచారం నిర్వహిస్తున్నారు. అధికార వైసీపీ అభ్యర్థులు నవరత్నాలే ప్రధాన అజెండాగా ప్రజల్లోకి వెళుతున్నారు.

వీరి మధ్యే పోటీ...



రాప్తాడు నియోజకవర్గం నుంచి టీడీపీ కూటమి అభ్యర్థిగా మాజీ మంత్రి పరిటాల సునీత, అధికార వైసీపీ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పోటీ పడుతున్నారు. రాయదుర్గం నుంచి టీడీపీ కూటమి అభ్యర్థిగా మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు, వైసీపీ అభ్యర్థిగా ఏపీఐఐసీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే మెట్టు గోవిందరెడ్డి తలపడుతున్నారు. ఉరవకొండ నియోజకవర్గం నుంచి టీడీపీ కూటమి అభ్యర్థిగా సిటింగ్ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, వైసీపీ నుంచి మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి పోటీలో ఉన్నారు. అనంతపురం అర్బన్ నుంచి టీడీపీ కూటమి అభ్యర్థిగా రాప్తాడు మాజీ ఎంపీపీ దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్, వైసీపీ అభ్యర్థిగా సిటింగ్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, గుంతకల్లు నియోజకవర్గం నుంచి టీడీపీ కూటమిఅభ్యర్థిగా గుమ్మనూరు జయరాం, వైసీపీ అభ్యర్థిగా సిటింగ్ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి, కళ్యాణదుర్గం టీడీపీ కూటమి అభ్యర్థిగా అమిలినేని సురేంద్రబాబు, వైసీపీ అభ్యర్థిగా సిటింగ్ ఎంపీ తలారీ రంగయ్య, తాడిపత్రి నియోజకవర్గంలో టీడీపీ కూటమిఅభ్యర్థిగా జేసీ అశ్మిత్‌రెడ్డి, వైసీపీ అభ్యర్థిగా సిటింగ్ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తలపడుతున్నారు. శింగనమల నియోజకవర్గం టీడీపీ కూటమి అభ్యర్థిగా బండారు శ్రావణిశ్రీ, వైసీపీ అభ్యర్థిగా వీరాంజనేయులు పోటీలో ఉన్నారు. ప్రధాన పార్టీలకు చెందిన వీరి మధ్యే పోటీ నెలకొంది. మిగిలినవారి ప్రభావం నామమాత్రంగానే ఉంటుందని భావిస్తున్నారు. అనంతపురం ఎంపీ స్థానానికి అధికార వైసీపీ నుంచి పెనుకొండ సిటింగ్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి శంకర్‌నారాయణ, టీడీపీ కూటమి అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణలు పోటీలో ఉన్నారు. వీరి మధ్య ప్రధానంగా పోటీ ఉంది.

టీడీపీ అభ్యర్థుల్లో కదనోత్సాహం



సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో టీడీపీ అభ్యర్థులు కదనోత్సాహంతో ముందుకు సాగుతున్నారు. వైసీపీ ఐదేళ్ల పాలన అరాచకానికి పరాకాష్ఠగా నిలవడంతో అన్ని వర్గాల ప్రజలు కూటమి టీడీపీ అభ్యర్థులపైనే ఆదరణ చూపుతున్నారు. రాయలసీమ బిడ్డనని చెప్పుకునే సీఎం జగన్మోహన్‌రెడ్డి.. కరువు జిల్లా అనంతకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్న విషయాన్ని కూటమి అభ్యర్థులు ప్రజల్లోకి తీసుకుపోతున్నారు. జిల్లాకు జీవనాధారణమైన హంద్రీనీవా విస్తరణ పనులు చేపట్టకపోవడం, మిగిలిన ప్రాజెక్టులను విస్మరించడంతో రైతాంగం పూర్తిస్థాయిలో వైసీపీని వ్యతిరేకిస్తోందన్న భావన ఆ వర్గాల్లో వ్యక్తమవుతోంది. టీడీపీ హయాంలో తెచ్చిన కియ పరిశ్రమ మినహా... వైసీపీ పాలనలో ఒక్క పరిశ్రమ కూడా తీసుకురాకపోవడం, ఒక్క ప్రభుత్వ ఉద్యోగాన్ని కూడా భర్తీ చేయకపోవడంతో నిరుద్యోగ యువత తీవ్ర అసంతృప్తిలో కొట్టుమిట్టాడుతోంది. వైసీపీ పాలనపై నిరుద్యోగ యువత గుర్రుగా ఉంది. ఇలా అన్ని వర్గాల ప్రజలు వైసీపీ ఐదేళ్ల పాలనతో పాటు... స్థానిక ప్రజాప్రతినిధులు సాగించిన అరాచకాలు, దౌర్జన్యాలు, అవినీతిపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఈ అంశాలన్నింటితో పాటు... టీడీపీ ఐదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి... అన్ని వర్గాల ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి చొప్పిస్తూ చైతన్యవంతులను చేస్తున్నారు. అధికార వైసీపీ నుంచి ప్రతి నియోజకవర్గంలోనూ టీడీపీలోకి వలసలు పెరిగిపోతున్నాయి. ఈ పరిణామాలన్నీ అనుకూలంగా మలుచుకుంటూ గెలుపే లక్ష్యంగా కూటమి అభ్యర్థులు ఈ పక్షం రోజుల్లో మరింత ఉధృత ప్రచారం దిశగా కార్యచరణ రూపొందించుకుంటున్నారు.

వైసీపీలో గుబులు



వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు అధికమవుతుండటంతో ఆ పార్టీ అభ్యర్థుల్లో రోజురోజుకు గుబులు పెరుగుతోంది. సీఎం జగన్ బటన్ నొక్కుడు తప్ప... జిల్లా అభివృద్ధిని పట్టించుకోలేదన్న అభద్రతా భావం వైసీపీ అభ్యర్థులను వెంటాడుతోంది. సిటింగ్ ఎమ్మెల్యేలు నియోజకవర్గంలో ఏం అభివృద్ధి పనులు చేశామో చెప్పుకోలేని పరిస్థితిలో ఉన్నారు. ఆ పార్టీ వర్గాల్లోనూ అదే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరోవైపు ఉద్యోగ వర్గాలు అధికార వైసీపీపై గుర్రుగా ఉన్నాయి. నిరుద్యోగ యువతలోనూ అదే అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ పరిణామాలు అధికార వైసీపీ అభ్యర్థులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఏ అజెండాతో ప్రచారంలో ముందుకెళ్లాలో దిక్కుతోచని స్థితిని అధికార పార్టీ అభ్యర్థులు ఎదుర్కొంటున్నారు. నియోజకవర్గాల్లో తమ బలంగా చెప్పుకునే రెడ్డి సామాజికవర్గం నేతలు సైతం టీడీపీ బాట పట్టడంతో తీవ్ర నైరాశ్యాన్ని ఎదుర్కొంటున్నారు. సీఎం జగన్ త్వరలో విడుదల చేసే మేనిఫెస్టో పైనే ఆ పార్టీ అభ్యర్థులు ఆధారపడి ఉన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన మేనిఫేస్టో అంశాలనే అమలు చేయకపోవడంతో ప్రజలలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. త్వరలో విడుదల చేసే మేనిఫెస్టోను ప్రజలు నమ్ముతారా..? లేదా? అనే ప్రశ్న ఆ వర్గాల్లోనే ఉత్పన్నమవుతోంది. టీడీపీ అధినేత చంద్రబాబు విడుదల చేసిన సూపర్‌సిక్స్ పథకాలు ప్రజల్లోకి చొచ్చుకుపోతుండటం వైసీపీ అభ్యర్థులను మరింత ఇబ్బందిపెడుతోంది. వైసీపీ అభ్యర్థుల పరిస్థితి దయనీయంగా మారిందనడంలో ఎలాంటి సందేహం లేదు.

హమ్మయ్యా..!

అన్నీ ఓకే..!

ప్రధాన పార్టీల అభ్యర్థుల నామినేషన్లు ఆమోదం

- అసెంబ్లీ స్థానాలకు 136 ఆమోదం.. 44 తిరస్కరణ
- ఎంపీ స్థానానికి 21 ఆమోదం.. నాలుగు తిరస్కరణ
- ఉపసంహరణకు 29 వరకూ గడువు

కలెక్టరేట్‌లో ఎంపీ నామినేషన్లను పరిశీలిస్తున్న అధికారులు



అనంతపురం టౌన్, ఏప్రిల్ 26: జిల్లాలో పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలకు దాఖలైన నామినేషన్ల పరిశీలన శుక్రవారం పూర్తి అయ్యింది. ప్రధాన పార్టీల అభ్యర్థుల నామినేషన్లు అన్నీ ఆమోదం పొందడంతో ఆయా పార్టీల నాయకులు ఊపిరి పీల్చుకున్నారు. ఎంపీ స్థానానికి 21 మంది నామినేషన్లు, ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు 136 మంది నామినేషన్లు ఆమోదం పొందాయి. షెడ్యూల్ మేరకు ఈ నెల 18నుంచి 25 వరకు అనంతపురం ఎంపీ, ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు నామినేషన్లను స్వీకరించారు. ఎంపీ స్థానానికి 25 మంది అభ్యర్థులు 38 సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు 180 మంది అభ్యర్థులు 285 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. ఇవన్నీ ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఉన్నాయా లేదా అని శుక్రవారం పరిశీలించారు.

- కలెక్టరేట్‌లో ఎంపీ స్థానానికి వచ్చిన నామినషన్లను ఎన్నికల సాధారణ వ్యవహారాల కేంద్ర పరిశీలకులు అజయ్‌నాథ్, జిల్లా ఎన్నికల అధికారి వినోద్‌కుమార్, ఏఆర్‌ఓ రమేష్‌రెడ్డి పర్యవేక్షణలో పరిశీలించారు. సరైన సమాచారం నమోదు చేయనందుకు నలుగురి నామినేషన్లను తిరస్కరించారు. మిగిలిన 21 మంది అభ్యర్థుల నామినేషన్లను ఆమోదించారు. ప్రధాన పార్టీలైన టీడీపీ, వైసీపీ, కాంగ్రెస్, సీపీఐ తరఫున దాఖలైన నామినేషన్లు ఆమోదం పొందాయి.
- జిల్లాలో ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాలకు దాఖలైన 285 నామినేషన్ సెట్స్‌ను ఆయా నియోజకవర్గాల ఎన్నికల రిటర్నింగ్ అధికారులు శుక్రవారం పరిశీలించారు. ఇందులో 136 మంది అభ్యర్థుల నామినేషన్లు ఆమోదం పొందాయి. సరైన సమాచారం పొందుపరచని 44 మంది అభ్యర్థుల నామినేషన్లను తిరస్కరించారు.
- నామినేషన్ల ఉపసంహరణకు ఈ నెల 29 వరకు గడువు ఉంది. ఆ తర్వాత ఎన్నికల బరిలో ఏ ఏ నియోజకవర్గంలో ఎంతమంది ఉన్నారో అధికారులు ప్రకటిస్తారు. అభ్యర్థులు మే 11 వరకు ప్రచారం చేసుకోవచ్చు. మే 13న పోలింగ్, జూన్ 4న కౌంటింగ్ జరుగుతుంది.



నియోజకవర్గాల వారీగా దాఖలైన నామినేషన్లు.. ఆమోదం పొందినవి

నియోజకవర్గం	నామినేషన్ వేసిన అభ్యర్థులు	ఆమోదం	తిరస్కరణ
రాయదుర్గం	17మంది	14	03
ఉరవకొండ	20మంది	11	09
గుంతకల్లు	20మంది	17	03
తాడిపత్రి	28మంది	26	02
శింగనమల	22మంది	16	08
అనంతపురం అర్బన్	28మంది	21	07
కళ్యాణదుర్గం	17మంది	16	01
రాప్తాడు	26మంది	15	11

మీ పనితీరు వెరీ బ్యాడ్

కమాండ్ కంట్రోల్ అధికారులపై కలెక్టర్ ఆగ్రహం

అనంతపురం టౌన్, ఏప్రిల్ 26: జిల్లా కేంద్రంలోని ఎన్నికల కమాండ్ కంట్రోల్ రూం పనితీరుపై జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికల సమాచారాన్ని సేకరించాల్సిన కమాండ్ కంట్రోల్ రూం అధికారులు మొదటి నుంచి అలసత్వం వహిస్తున్నారు. పత్రికలకు సమాచారాన్ని సకాలంలో ఇవ్వడం లేదు. సాధారణ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ గురువారం మధ్యాహ్నం మూడు గంటలకే పూర్తి అయినా.. అర్ధరాత్రి వరకూ ఆ సమాచారాన్ని ఇవ్వలేదు. దీంతో నామినేషన్లకు సంబంధించిన సమగ్ర సమాచారం పత్రికలలో రాలేదు. కమాండ్ కంట్రోల్ రూం పనితీరును విలేకరులు శుక్రవారం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన కమాండ్ కంట్రోల్ అధికారులు, సిబ్బందిని పిలిపించి ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మీ పనితీరు వెరీ బ్యాడ్. ఇంకోసారి ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవు' అని హెచ్చరించారు.

ఆర్డీటీ సెట్‌కు దరఖాస్తుల ఆహ్వానం

అనంతపురం క్లాక్‌టవర్, ఏప్రిల్ 26: పదో తరగతిలో(2023-24 విద్యా సంవత్సరం) ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు ఇంటర్ ప్రవేశాల కోసం ఆర్డీటీ సెట్‌కు దరఖాస్తు చేసుకోవాలని ఆ సంస్థ ఎడ్యుకేషన్ డైరెక్టర్ మోహన్ మురళి సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు కులంతో సంబంధం లేకుండా ఆర్డీటీ సెట్‌కు అర్హులని తెలిపారు. ఆర్డీటీలో స్పాన్సర్ నంబర్ ఉన్న విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల్లో చదివినా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. పదో తరగతిలో 500పైగా మార్కులు సాధించిన విద్యార్థులు ఉమ్మడి జిల్లాలో ఉన్న ఆర్డీటీ ఫీల్డ్ ఆఫీసుల్లో పదో తరగతి మార్కుల జాబితా, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, కులధ్రువీకరణ పత్రం (ఎస్సీ, ఎస్టీ, బీసీ), 3 పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో దరఖాస్తులు అందజేయాలని సూచించారు. మే 4వతేదీ నుంచి పదో తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని, మే 19న ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రవేశపరీక్ష నిర్వహిస్తామని తెలిపారు. మరిన్ని వివరాలకు 08554-271353, 271354 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

వైసీపీ రాక్షస పాలనకు చరమగీతం పాడండి

- టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్



జగన్ అవినీతి, అక్రమాలపై చార్జ్ షీట్ ఆవిష్కరణ..

అనంతపురం అర్బన్, ఏప్రిల్ 26: ప్రజలంతా ఏకమై వైసీపీ రాక్షస పాలనకు చరమగీతం పాడాలని టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ కోరారు. శ్రీనగర్ కాలనీలోని పార్టీ అర్బన్ కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాసులు, జనసేన జిల్లా ఉపాధ్యక్షుడు అంకే ఈశ్వరయ్యతో కలిసి శుక్రవారం జగన్ ఐదేళ్ల పాలన అవినీతి, అక్రమాలపై ఎన్డీయే కూటమి ఆధ్వర్యంలో చార్జ్ షీట్‌ను ఆవిష్కరించారు. సీఎం జగన్ మరోసారి ప్రజలను మభ్యపెట్టేందుకు కుట్రలు పన్నుతున్నారని, ప్రతి ఒక్కరూ అప్రమత్తం కావాలని అన్నారు. గత ఎన్నికల్లో ఒక్క చాన్స్ పేరుతో అబద్ధాలు, అసత్య హామీలతో అధికారం చేపట్టారని, ఆ తర్వాత అన్ని వర్గాలను నట్టేట ముంచారని విమర్శించారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరిపై రూ.10 లక్షలు చొప్పు అప్పు మోపారని అన్నారు. రాష్ట్రాన్ని ఇసుక, మైనింగ్, మద్యం మాఫియా మార్చేశారని ధ్వజమెత్తారు. రేపో మాపో మరో అబద్ధపు మేనిఫెస్టోను విడుదల చేసేందుకు జగన్‌రెడ్డి సిద్ధమయ్యారని అన్నారు. సొంత బాబాయ్‌ని హత్య చేసినోళ్లకు కొమ్ముకాస్తూ.. చెల్లెళ్లను రోడ్డుకు ఈడ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి సైకోకు ఒక్క రోజు కూడా పాలన సాగించేందుకు వీల్లేదని అన్నారు. చంద్రబాబు సీఎం అయితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఉమ్మడి జిల్లాలో అన్ని అసెంబ్లీ స్థానాలు, రెండు ఎంపీ స్థానాల్లో కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

పాలిసెట్‌కు సర్వం సిద్ధం

24 పరీక్షాకేంద్రాలు ఏర్పాటు

అనంతపురం సెంట్రల్, ఏప్రిల్ 26: పాలిసెట్ నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు చేశారు. జిల్లా వ్యాప్తంగా 24 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలకు అన్ని సదుపాయాలను సమకూర్చామని పాలిసెట్ కో ఆర్డినేటర్ జయచంద్రారెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ పరీక్షలకు శనివారం జిల్లా వ్యాప్తంగా 8,880 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. జిల్లా పరిశీలకులు చంద్రమోహన్ పరీక్షా కేంద్రాల ఏర్పాటును శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అనంతపురంలో పది, కళ్యాణదుర్గంలో మూడు, తాడిపత్రిలో ఏడు, గుంతకల్లులో నాలుగు కేంద్రాలను పరీక్షలకు సిద్ధంచేశామన్నారు. ఉదయం 11నుంచి మధ్యాహ్నం ఒంటి గంటవరకు పరీక్ష నిర్వహిస్తామని, విద్యార్థులు గంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. రవాణా సదుపాయాలను దృష్టిలో పెట్టుకుని, సమీప పట్టణ కేంద్రాలనే విద్యార్థులకు కేటాయించామని తెలిపారు. హాల్ టిక్కెట్, హెచ్‌బీ పెన్సిల్, బాల్‌పాయింట్ పెన్ను విద్యార్థులు వెంట తెచ్చుకోవాలని సూచించారు.

- అటకెక్కిన మూడు రిజర్వాయర్ల నిర్మాణం
- భూ సేకరణ కూడా చేయని వైసీపీ ప్రభుత్వం
- రాప్తాడు ప్రజలకు మాట ఇచ్చి.. తప్పిన సీఎం జగన్



దేవరకొండ వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకం

శంకుస్థాపనలతోనే సరి..!

సాగునీటి ప్రాజెక్టులను సీఎం జగన్ తీవ్ర నిర్లక్ష్యం చేశారు. ఐదేళ్లలో కరువు జిల్లా ప్రాజెక్టుల గురించి మాటలు చెప్పడమేగాని.. చేతల్లో చూపించలేదు. ఇందుకు ఉదాహరణ.. రాప్తాడు నియోజకవర్గంలో ప్రాజెక్టుల శంకుస్థాపనలు. శిలా ఫలకాలను ఏర్పాటు చేసి ప్రజలను మభ్యపెట్టారు. రాప్తాడు నియోజకవర్గంలో రిజర్వాయర్లు ఏర్పాటు చేసి తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని, ప్రతి ఎకరాకూ సాగునీరు ఇస్తామని ఊదరగొట్టారు. పొలాలను సస్యశ్యామలం చేస్తామని ఎన్నికల ముందు, అధికారంలోకి వచ్చిన తరువాత కూడా జగన్ గొప్పలు చెప్పారు. కానీ చేతల్లో చూపలేదు. శంకుస్థాపన చేసి ఏళ్లు గడుస్తున్నా ఒక్క ఇటుక కూడా వేయలేదు. భూసేకరణ పనులు కూడా మొదలు పెట్టలేదు. - రాప్తాడు

మూడు అన్నారు..

జీడిపల్లి రిజర్వాయర్ నుంచి పేరూరు డ్యాంకు నీటిని తరలించే క్రమంలో రాప్తాడు నియోజకవర్గంలో మూడు రిజర్వాయర్లను నిర్మిస్తామని జగన్ ప్రభుత్వం ప్రకటించింది. చెన్నేకొత్తపల్లి మండలం వెంకటాంపల్లి వద్ద 0.89 టీఎంసీల నీటి సామర్థ్యంతో దేవరకొండ రిజర్వాయర్, ఆత్మకూరు మండలంలో తోపుదుర్తి వద్ద 1.05 టీఎంసీలతో ఒక రిజర్వాయర్, ముట్టాల వద్ద 1.06 టీఎంసీల సామర్థ్యంతో మరో రిజర్వాయర్ నిర్మిస్తామని అన్నారు. వీటికి రూ.803 కోట్లను వెచ్చిస్తామని అన్నారు. చెన్నేకొత్తపల్లి మండలం దేవరకొండ వద్ద రిజర్వాయర్ నిర్మాణానికి 2020 డిసెంబరు 9వ తేదీన సీఎం జగన్ తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్‌గా పైలాన్ ఆవిష్కరించారు. రిజర్వాయర్‌ను పూర్తిచేసి 75 వేల ఎకరాలకు సాగు నీరు అందిస్తామని ప్రకటించారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి బొత్స సత్య నారాయణ, స్థానిక ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, జిల్లాలోని ఇతర ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సీఎం జగన్ వర్చువల్ విధానంలో పైలాన్ ఆవిష్కరించి నాలుగేళ్లు గడుస్తున్నా రిజర్వాయర్ల నిర్మాణానికి ఒక్క ఇటుక కూడా వేయలేదు.

భూసేకరణ కూడా చేయలేదు...

రిజర్వాయర్లు నిర్మించాలంటే నీటి సామర్థ్యం బట్టి దేవరకొండ వద్ద దాదాపు 820 ఎకరాలు, తోపుదుర్తి వద్ద 1400 ఎకరాలు, ముట్టాల వద్ద 980 ఎకరాలు భూమి అవసరమని అధికారులు నిర్ధారించారు. భూ సేకరణ పనులు ప్రారంభించలేదు. ఎకరాకు ఇంత పరిహారం ఇస్తామని కూడా స్పష్టంగా తెలపలేదు. భూ సేకరణ వెంటనే చేపడతామని 2022 జూన్ 14న చెన్నేకొత్తపల్లిలో రైతు దినోత్సవ సభలో సీఎం జగన్ ప్రకటించారు. అయితే ఇప్పటి వరకూ భూ సేకరణ చేయలేదు. 2017 డిసెంబరు 13న రాప్తాడులో జగన్ నిర్వహించిన ప్రజా సంకల్పయాత్రలో రూ. 4 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఐదేళ్ల పూర్తయినా ఆ హామీ అమలు కాలేదు.

మాటలే.. చేతల్లో లేదు..



రాప్తాడు నియోజకవర్గంలో రిజర్వాయర్లను నిర్మించి, పిల్ల కాలువల ద్వారా సాగునీరు అందిస్తామని ఎన్నికలకు ముందు, అధికారంలోకి వచ్చిన తరువాత జగన్ హామీ ఇచ్చారు. శంకుస్థాపన చేసి నాలుగేళ్లవుతోంది. ఇప్పటి వరకూ ఒక్క రిజర్వాయర్ నిర్మాణానికీ చర్యలు చేపట్టలేదు. ఒక్క ఇటుక కూడా వేయలేదు. భూ సేకరణ కూడా చేయలేదు. ఐదేళ్లుగా హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశారు. రిజర్వాయర్ల నిర్మాణంలో సీఎం జగన్, ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి విఫలమయ్యారు.

\- లింగన్న, రైతు సంఘం నాయకుడు

సంఘీభావం



కళ్యాణదుర్గం నియోజకవర్గ టీడీపీ కూటమి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబుకు హైదరాబాద్‌కు చెందిన పీపుల్ కంబైన్ గ్రూప్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రసన్న మందవ శుక్రవారం కలిశారు. ఎన్నికల ప్రచారంలో ఉన్న ఆయనకు సంఘీభావం తెలిపారు.

దుడ్లకు ఓటేస్తే అభివృద్ధి చేస్తారా ?



దుడ్లు తీసుకుని ఓట్లేస్తే.. లెక్కిచ్చినోళ్లు ఇంగ గ్రామాన్ని ఏంటికి అభివృద్ధి చేస్తారు. నాకు ఓటు హక్కు వచ్చినప్పుడు మా ఊర్లో అందరూ ఒక చోట సమావేశమై ఎవరికి ఓటు వేయాలనే దానిపై చర్చించేవారు. ఫలానా వ్యక్తికి ఓటేస్తే గ్రామంలో మంచి పనులు చేస్తాడని అందరూ కూడబలుక్కుని అతడికే ఓటేసేవారు. ఇప్పుడు అన్నింటికి దుడ్లే ప్రామాణికం అయ్యాయి. గెలిచిన తరువాత గ్రామంలో పనులు చేయాలని నాయకుడిని నిలదీసే పరిస్థితి లేకుండాపోయింది. ఒకవేళ ఎవరైనా పనులు చేయమని గట్టిగా అడిగితే మీరేమైనా ఉద్దరగా ఓట్లేశారా? దుడ్లు తీసుకున్నారు కదా..! గమ్మున ఉండండి అని ముఖం మీదే చెబుతున్నారు. అప్పట్లో సమస్యలు చెప్పిన వెంటనే పరిష్కారానికి కృషి చేసేవారు. అందుకే యువకులు ఓటు విలువ తెలుసుకుని దేశాభివృద్ధికి దాన్ని వినియోగించాలి.

- శింగనమల

ఎన్నికల గుర్తులు ఎప్పుడు మొదలయ్యాయంటే..!

కొత్తచెరువు, ఏప్రిల్ 26: ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి పార్టీకి ఎన్నికల సంఘం గుర్తులు కేటాయిస్తుంది. ఇది మన దేశంలో తొలి ఎన్నికల నుంచి ఆనవాయితీగా వస్తోంది. తొలి ఎన్నికల సమయంలో దేశంలో అక్షరాశ్యతా శాతం తక్కువగా ఉండటంతో అభ్యర్థుల పేర్లు నిరక్షరాస్యులు తెలుసుకోలేరని భావించిన ఎన్నికల సంఘం గుర్తులు కేటాయించింది. 1952లో ఎన్నికల గుర్తులను ప్రముఖ చిత్రకారుడు ఎంఎస్ సేథీతో పెన్సిల్ ద్వారా పలు చిత్రాలను గీయించి, వాటిలో పలు గుర్తులను బ్యాలెట్ పత్రాలలో ఉపయోగిస్తూ వచ్చారు. కేంద్ర ఎన్నికల సంఘం గుర్తించిన జాతీయ, ప్రాంతీయ, రాజకీయ పార్టీలకు వారు ఎంచుకున్న గుర్తులను కేటాయించేవారు. ఆయా రాజకీయ పార్టీల తరఫున బీఫాం సమర్పించి పోటీ చేసే అభ్యర్థులకు ఆ పార్టీ గుర్తులను కేటాయించేవారు. అయితే ప్రస్తుతం ఈవీఎంలు వచ్చాక గుర్తులతోపాటు అభ్యర్థి పేరు, ఫొటోను అందుబాటులో ఉంచుతున్నారు.


ఎన్నికల గుర్తులు

ఎన్నెన్నో మార్పులు



కదిరి అర్బన్, ఏప్రిల్ 26: తొలి ఎన్నికల నుంచి నేటి వరకు ఎన్నికల నిర్వహణలో కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నో సంస్కరణలు తెచ్చింది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి 1985వరకు ఓటు హక్కు కనీస వయసు 21ఏళ్లుగా ఉండేది. అయితే రాజీవ్‌గాంధీ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత 1988లో 61వ రాజ్యాంగ సవరణ ద్వారా ఓటు హక్కు వయసును 18 ఏళ్లకు తగ్గించారు. ఎన్నికల నిర్వహణలో సమూల సంస్కరణలు అమలు చేసిన ఘనత మాత్రం 1990లో కేంద్ర ఎన్నికల కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన టీఎన్ శేషన్‌కు దక్కుతుంది. 1952లో జరిగిన మొదటి సాధారణ ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా 55పార్టీలు బరిలో నిలవగా 2014నాటికి ఆసంఖ్య 370కు చేరింది. ప్రస్తుత బ్యాలెట్ పేపర్‌తో ఎన్నికలు నిర్వహించే విధానం నుంచి ఎలక్ట్రానిక్ ఓటింగ్‌యంత్రాలు వినియోగించే విధానాన్ని అమలు చేస్తున్నారు. 2019 ఎన్నికల నుంచి ఓటు ఎవరికి వేశారో తెలుసుకునేందుకు ఓటరు వెరిఫైడ్ పేపర్ ఆడిట్ ట్రైల్(వీవీప్యాడ్) యంత్రాలను వినియోగిస్తున్నారు


టోల్‌ఫ్రీ నెంబర్ 1950 ఎందుకంటే..!

రాయదుర్గం, ఏప్రిల్ 26 : కేంద్ర ఎన్నికల సంఘం టోల్ ఫ్రీ నెంబర్ 1950 అమలులోకి తెచ్చింది. దేశవ్యాప్తంగా ఈ నెంబరుతో అన్ని జిల్లాల్లోను కాల్ సెంటర్లను ప్రారంభించింది. ముఖ్యంగా 1950నే ఎందుకు ప్రవేశపెట్టిందనే విషయం వెనుక ప్రత్యేకత దాగి ఉంది. దేశంలో ఎన్నికల సంఘం 1950లో ఏర్పడింది. అప్పటి నుంచి సార్వత్రిక, స్థానిక సంస్థలు సహా పలు రకాల ఎన్నికలను నిర్వహిస్తోంది. ఎన్నికల కమిషన్‌ను ప్రారంభించిన సంవత్సరానికి గుర్తుగా ప్రజలు మరువకుండా ఉండేలా ఈ నెంబరును దేశవ్యాప్తంగా అమలు చేస్తున్నారు.

కార్మికులను ముంచిన జగన్..!

- వైసీపీ ప్రభుత్వంలో పలు సంక్షేమ పథకాలు రద్దు
- కొన్ని డీఆర్‌డీఏలో విలీనం
- భవన నిర్మాణ కార్మికులకు మొండిచేయి
- గత ప్రభుత్వ పాలనను గుర్తు చేసుకుంటున్న కార్మికులు

ధర్మవరం





ఇళ్ల నిర్మాణం చేపడుతున్న భవన నిర్మాణ కార్మికులు

ప్రతిపక్ష నేతగా తమను నమ్మించి అధికారంలోకి వచ్చాక మోసం చేశాడని సీఎం జగన్‌పై భవన నిర్మాణ కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నమ్మి ఓట్లేస్తే నట్టేట ముంచాడని మండిపడుతున్నారు. భవన నిర్మాణ రంగంపై ఆధారపడ్డ అసంఘటిత కార్మికుల సంక్షేమం కోసం గత టీడీపీ ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలుచేసిందని గుర్తు చేసుకుంటున్నారు.

పలు పథకాలు రద్దు

చంద్రబాబు ప్రభుత్వం అమలు చేసిన పలు కార్మిక సంక్షేమ పథకాలను అధికారంలోకి రాగానే వైసీపీ ప్రభుత్వం రద్దు చేసింది. ఐదారేళ్ల కిందట వివిధపథకాల కోసం వచ్చే కార్మికులతో కళకళలాడిన కార్మికశాఖ కార్యాలయం నేడు వెలవెలబోయింది. జగన్ ఆడిన ఓట్లాటలో అసంఘటిత కార్మికులు ఓడిపోయారని కార్మికసంఘాలు నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో వృత్తి పనిముట్లు ఇస్తే...వైసీపీ ప్రభుత్వం వాటిని ఆపేశారని తాపీ మేస్త్రీలు ఆక్రోశిస్తున్నారు. శ్రీసత్యసాయి జిల్లాలో సంఘటిత, అసంఘటిత కార్మికులు దాదాపు లక్షకుపైగా ఉన్నారు. వీరికి గత టీడీపీ ప్రభుత్వంలో పలు పథకాలు అమలు చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక సగం పథకాలను రద్దు చేసింది. కొన్నింటిని కార్మికశాఖ నుంచి తొలగించి, గ్రామీణుల కోసం డీఆర్‌డీఏ అమలు చేస్తున్న పథకాలే కార్మికులకు కూడా వర్తిస్తాయని, ప్రత్యేకంగా కార్మిక శాఖ పర్యవేక్షణలో అమలు చేయకుండా ఆపేసింది.

నైపుణ్య శిక్షణ ఏదీ..?





భవన, ఇతర రంగాల్లో పనిచేసే సంఘటిత, అసంఘటిత కార్మికులకు వృత్తి నైపుణ్య శిక్షణ ఇచ్చి టీడీపీ ప్రభుత్వం ప్రోత్సహించింది. శిక్షణకాలంలో ప్రతి రోజూ రూ.300 స్టయిఫండ్ ఇచ్చేది. వైసీపీ అధికారంలోకి వచ్చాక నైపుణ్య శిక్షణ ఎత్తేశారు.

పరికరాలు ఎక్కడ..?

నిర్మాణరంగంలోని తాపీ మేస్త్రీలు, ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లు అవసరమైన వృత్తి పనిముట్ల కోసం అప్పుల చేయాల్సిన ఉండేది. చంద్రబాబునాయుడు వారి ఆర్థిక ఇబ్బందులు గుర్తించి నాణ్యమైన వృత్తి పనిముట్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఒక్కొక్క కార్మికుడికి సగటున రూ.25వేల నుంచి రూ.లక్షకు పైగా ఖర్చుచేశారని కార్మికసంఘాల నాయకులు పేర్కొంటున్నా రు. జగన్ సీఎంగా బాధ్యతలు చేపట్టాక వృత్తి పనిముట్ల పంపిణీ పథకాన్ని రద్దుచేశారు. ఈ ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం కార్మికశాఖను నిర్వీర్యం చేసిందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

డీఆర్‌డీఏ కార్యాలయానికి వెళ్లాల్సిందే

కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా గుర్తింపు కార్డు పొందిన కార్మికులు ఎవరైనా 18 ఏళ్ల పైబడిన తమ కూతురికి పెళ్లి చేయాలంటే చంద్రన్న పెళ్లికానుక కోసం కార్మికశాఖ అధికారులకు దరఖాస్తు చేసుకునేవారు. అలాగే ఏదైనా ప్రమాదంలో మరణించిన, గాయపడినా చంద్రన్న బీమా కోసం కార్మిక శాఖ కార్యాలయం తలుపులు తట్టేవారు. ప్రమాదంలో మరణించినా, శాశ్వత అంగవైకల్యం పొందినా రూ.5లక్షలు ఇచ్చేవారు. సాధారణ మరణం అయితే రూ.60వేలు ఆర్థిక సాయం ఉండేది. గుర్తింపు కార్డులేని కార్మికులు మరణించినా కూడా రూ.50వేలు వచ్చేవి. చదువుకునే పిల్లలు ఉంటే స్కాలర్‌షిప్‌లు అందజేసేవారు. ఇవేపథకాలు డీఆర్‌డీఏ అమలు చేస్తుందని అక్కడ ఇక్కడా రెండు చోట్ల కార్మికులు లబ్ధి పొందే అవకాశం ఉందని వైసీపీ ప్రభుత్వం సరికొత్త వాదనకు తెరతీసింది. సంక్షేమ పథకాలకు డీఆర్‌డీఏకి దరఖాస్తు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. అంటే దాదాపు 11 సంక్షేమపథకాలు కార్మికశాఖ పరిధి నుంచి తీసేసింది. కేంద్రం అమలు చేస్తున్న ఈ శ్రమ్ తప్ప రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే ఏ ఒక్క పథకం కూడా కార్మికశాఖ ప్రస్తుతం అమలు చేయడం లేదు.


కంపచెట్లు, పిచ్చి మొక్కలతో నిండిన లేఅవుట్

నల్లమాడ కనుమరుగు

- నియోజకవర్గాల పునర్విభజన ఫలితం

నల్లమాడ, ఏప్రిల్ 26: నియోజకవర్గాల పునర్విభజనలో కనుమరుగైన నియోజకవర్గాల్లో నల్లమాడ ఒకటి. 1955లో నల్లమాడ నియోజకవర్గం ఏర్పడింది. దీని పరిధిలో తనకల్లు, నల్లచెరువు, అమడగూరు, ఓడీచెరువు, నల్లమాడ మండలాలుండేవి. 1955నుంచి 2004దాకా నల్లమాడ అసెంబ్లీ స్థానానికి 11సార్లు ఎన్నికలు జరిగాయి. 2008లో జరిగిన పునర్విభజనలో నల్లమాడ నియోజకవర్గ పరిధిలోని మూడు మండలాలు, గోరంట్ల నియోజకవర్గంలోని మూడు మండలాలను కలుపుతూ కొత్తగా పుట్టపర్తి నియోజకవర్గం ఆవిర్భవించింది. నల్లమాడ నియోజకవర్గంలో మిగిలిన మండలాలను కదిరి నియోజకవర్గంలో కలిపేశారు. ఈ నియోజకవర్గంలో 11సార్లు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు సార్లు కాంగ్రెస్ అభ్యర్థులు, నాలుగుసార్లు టీడీపీ అభ్యర్థులు, ఒక్కసారి స్వతంత్ర అభ్యర్థి గెలుపొందారు. కాంగ్రెస్‌పార్టీ నాయకుడు అగిశం వీరప్ప 1972నుంచి 1994దాకా ఆరు సార్లు పోటీ చేసి మూడుసార్లు విజయం సాధించాడు. 1955నాటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి బయప్పరెడ్డి, కమ్యూనిస్ట్ పార్టీ నాయకుడు లక్ష్మీనారాయణరెడ్డిపై గెలుపొందారు. 1962లో కాంగ్రెస్ అభ్యర్థి వేమారెడ్డి, ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన పాపిరెడ్డి చేతిలో ఓడిపోయారు. 1972, 1978 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి అగిశం వీరప గెలుపొందారు. టీడీపీ ఆవిర్భావంతో నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ పట్టు కోల్పోయింది. 1983లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి కె. రామచంద్రారెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి అగిశం వీరప్పపై గెలుపొందారు. 1985లో కూడా టీడీపీ అభ్యర్థి ఎస్. వెంకటరెడ్డి, కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి అగిశం వీరప్పపై గెలుపొందారు. 1989లో మాత్రం మళ్లీ అగిశం వీరప్ప గెలుపొందారు. 1994లో టీడీపీ అభ్యర్థి టీడీ నాగరాజారెడ్డి గెలుపొందారు. 1999లో టీడీపీ తరఫున పోటీ చేసిన పల్లె రఘునాథ్‌రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి మోహన్ రెడ్డిపై గెలుపొందారు. 2004లో పల్లె రఘునాథ్‌రెడ్డిపై మోహన్ రెడ్డి గెలుపొందారు. 2009లో ఆవిర్భవించిన పుట్టపర్తి నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థి పల్లె గెలుపొందారు. 2014లో కూడా మరోమారు గెలిచిన పల్లె చంద్రబాబు కేబినెట్‌లో మంత్రిగా పని చేశారు. 2019లో పల్లె రఘునాథ్‌రెడ్డిపై వైసీపీ అభ్యర్థి శ్రీధర్‌రెడ్డి విజయం సాధించారు. ప్రస్తుత ఎన్నికల్లో టీడీపీ తరఫున పల్లె సింధూరారెడ్డి, వైసీపీ అభ్యర్థి గా శ్రీధర్‌రెడ్డి ప్రధానంగా పోటీ పడుతున్నారు. ఈ ఎన్నికల్లో ఎవరు విజయం సాధిస్తారో త్వరలో తేలనుంది.



జగనన్నా..! ఇల్లు ఏదన్నా ?

పట్టాలు ఇచ్చారు.. ఇళ్లు మరిచారు... జగనన్న కాలనీలు లేఅవుట్లకే పరిమితం

పేదలకు తప్పని సొంతింటి నిరీక్షణ



మడకశిర, ఏప్రిల్ 26: నవరత్నాలు - పేదలందరికీ ఇళ్లు పేరుతో వైసీపీ ప్రభుత్వం ఆర్భాటంగా ప్రవేశపెట్టిన గృహ నిర్మాణపథకం ఏమాత్రం ముందుకు సాగడం లేదు. పథకం ప్రారంభించి రెండేళ్లయినా ఇంత వరకు ఇళ్లు మంజూరు కాలేదని లబ్ధిదారులు వాపోతున్నారు. సొంతిల్లు లేకపోవడంతో నిరుపేదలు కొంత మంది పూరి గుడిసెలోను, అద్దె ఇళ్లలో నివాసం ఉంటున్నారు. అహుడా పరిధిలోకి వచ్చిన ప్రాంతాల్లో మాత్రం ఇళ్లు మంజూరు చేశారు. మిగతా మండలాలకు ఇళ్లు మంజూరు కాలేదు. శ్రీ సత్యసాయి జిల్లాలో 32 మండలాల్లో 25 మండలాలను అహుడా పరిధిలోకి తెచ్చారు. తాడిమర్రి, ముదిగుబ్బ, మడకశిర, అగళి, రొళ్ల, గుడిబండ, అమరాపురం మండలాలు అహుడా పరిధిలోకి రాకపోవడంతో ఇళ్లు మంజూరు కాలేదు. ఈ ప్రాంతాల్లో లేఅవుట్లు వేసి పట్టాలు ఇచ్చినా నేటికి ఇళ్లు మాత్రం మంజూరు చేయలేదని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అగళి మండలంలో 21 లేఅవుట్లలో 613 మందికి, అమరాపురం మండంలో 21 లేఅవుట్లలో 724 మందికి, గుడిబండలో 16 లేఅవుట్లలో 290 మందికి, మడకశిర మండంలో 23 లేఅవుట్లలో 332 మందికి, మడకశిర అర్బన్ ఒక లేఅవుట్‌లో 326 మందికి, రొళ్ల మండలంలో 24 లేఅవుట్లలో 261 మంది లబ్ధిదారులకు పట్టాలు ఇచ్చారు. మడకశిర అర్బన్‌లో మాత్రమే జగనన్న కాలనీలో వేసిన లేఅవుట్లలో లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేశారు. అందులో లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు చేపట్టారు. అవి వివిధ దశలలో ఉన్నాయి.

పట్టా ఇచ్చి రెండేళ్లవుతోంది: సరస్వతి, అగళి

రెండేళ్ల కిందట పట్టా ఇచ్చారు. కానీ ఇంత వరకూ ఇల్లు మంజూరు చేయలేదు. గతంలో ఉన్న పాత ఇంటిలోనే నివాసం ఉంటున్నాం. అగళి సమీపంలో లేఅవుట్ వేసి 500 మందికి పట్టాలు ఇచ్చారు. అందులో ఎవరికీ ఇళ్లు మంజూరు కాలేదు.

జనసేన పార్టీ ఎన్నికల పరిశీలకుల నియామకం


భవానీ రవికుమార్



లక్ష్మీపతి

అనంతపురం ప్రెస్‌క్లబ్, ఏప్రిల్ 26: జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల పరిశీలకులను నియమించారు. ప్రతి నియో జకవర్గానికి ఇద్దరు చొప్పున మొత్తం 19 నియోజక వర్గాలకు పరిశీలకులను ని యమించారు. శుక్రవారం నియామకాలకు సంబంధించిన ఉత్తర్వులను ఆ పార్టీ రా జకీయ కార్యదర్శి హరిప్రసాద్ విడుదల చేశారు. జిల్లాకు చెందిన ఆ పార్టీ రాష్ట్ర కార్యక్రమాల నిర్వహణ ప్రధాన కార్యదర్శి భవానీ రవికుమార్‌ను భీమవరం అసెంబ్లీ నియోజకవర్గం, ఆ పార్టీ సీనియర్ నాయకులు కాయగూరల లక్ష్మీపతిని తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులుగా నియమించారు. వీరందరూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వారికి కేటాయించిన నియోజకవర్గాల్లో స్థానిక నాయకత్వంతో సమన్వయం చేసుకొని పార్టీ గెలుపు కోసం పనిచేయాలని అధిష్టానం ఆదేశించింది.

చేతకాక.. చెక్కులిచ్చేశారు



హౌసింగ్ లబ్ధిదారులు చెల్లించిన అదనపు డబ్బులకు చెక్కులు ఇస్తున్న అధికారులు

యాడికి, ఏప్రిల్ 26: పేదలకు సొంతింటి కల నెరవేర్చలేమని జగనన్న ప్రభుత్వం చేతులెత్తేసింది. దీంతో లబ్ధిదారులతో అదనంగా కట్టించుకున్న డబ్బులకు సంబంధించిన చెక్కులను శుక్రవారం 23మందికి అందజేసింది. సొంతింటి కల చెదరడంతో లబ్ధిదారులు ప్రభుత్వం, అధికారులకు శాపనార్థాలు పెడుతూ తమ డబ్బులకు సంబంధించిన చెక్కులను తీసుకువెళ్లారు. కొందరు లబ్ధిదారులు మాట్లాడుతూ ఏడాది కిందట తామే ఇల్లు కట్టిస్తామని రూ.35వేలు అదనంగా డబ్బులు చెల్లించాలని ప్రభుత్వం చెప్పడంతో వడ్డీకి అప్పులు తెచ్చి డబ్బులు కట్టామన్నారు. ఇప్పుడేమో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయలేక మమ్మల్ని ఇబ్బందులపాలు చేశారన్నారు. ఇళ్ల నిర్మాణాలు పూర్తికాలేదు, అప్పు తెచ్చిన డబ్బులకు మాత్రం వడ్డీ పెరిగింది. ఈ ప్రభుత్వానికి మా ఉసురు తగలక తప్పదు. ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామంటూ హౌసింగ్ కార్యాలయం వద్ద నుంచి వెళ్లిపోయారు.



ఒక లబ్ధిదారురాలికి వెనక్కి ఇచ్చిన చెక్కు

రూ.1.7లక్షల నగదు స్వాధీనం


స్వాధీనం చేసుకున్న నగదుతో వన్‌టౌన్ సీఐ సుబ్రహ్మణ్యం, సిబ్బంది

ధర్మవరం, ఏప్రిల్ 26: ఎటువంటి బిల్లులు లేకుండా నగదును తీసుకెళ్తున్న వ్యక్తి నుండి రూ.1.7లక్షలు స్వాధీనం చేసుకున్నట్టు వన్‌టౌన్ సీఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. స్థానిక ఎర్రగుంట్ల సర్కిల్లో శుక్రవారం తన తోపాటు ఎస్ఐ శ్రీనివాస్, ఏఎస్ఐ బాషా, సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేశామన్నారు. ఈ తనిఖీల్లో అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం గ్రామానికి చెందిన నల్లపరెడ్డి రూ.1లక్ష, నంద్యాల జిల్లా కలువపట్ల గ్రామానికిచెందిన బాలకంభన్న రూ.70వేలు ఎటువంటి ఆధారాలు లేకుండా తీసుకుకెళ్తుండటంతో ఎన్నికల నిబంధనల మేరకు ఆ నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు.

టీడీపీతోనే చేనేతల సంక్షేమం: అంబికా


కూటమి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను సన్మానిస్తున్న చేనేతలు

అనంతపురం అర్బన్, ఏప్రిల్ 26: చేనేతల సమస్యల పరిష్కారం టీడీపీతోనే సాధ్యమని అనంత అర్బన్ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుబాటి ప్రసాద్, ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం స్థానిక పద్మావతి ఫంక్షన్ హాల్‌లో చేనేతలతో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథులుగా వారితో పాటు అనంత పార్లమెంట్ ఎన్నికల పరిశీలకుడు నిమ్మల క్రిష్టప్ప హాజరయ్యారు. వైసీపీ పాలనలో చేనేతలకు జరిగిన అన్యాయంపై ఆ వర్గాలు ఆవేదన వ్యక్తం చేశారు. దగ్గుబాటి, అంబికా మాట్లాడుతూ.. టీడీపీ హయాంలో చేనేతలకు సబ్సిడీ పథకాలు అమలు చేసి ఆదుకోవడం జరిగిందన్నారు. వైసీపీ పాలనలో సబ్సిడీలు అందకపోగా ముడిసరుకు ధరలు పెరిగి చేనేతలు కుదేలవుతున్నారన్నారు. చేనేతలను ఆదుకునేందుకు నారాలోకేశ్ స్పష్టమైన ప్రణాళికతో ఉన్నారన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చేనేతలకు పూర్వ వైభవం వస్తుందన్నారు. టీడీపీని గెలిపించుకోవాల్సిన బాధ్యతను చేనేతలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుల లక్ష్మీనరసింహులు పాల్గొన్నారు.

లెక్క వచ్చిందోచ్..!



యల్లనూరు, ఏప్రిల్26: ఎన్నికల్లో ఓటర్లకు పంపిణీ చేయడానికి వైసీపీ అభ్యర్థి నుంచి మండలంలోని రెండు గ్రామాల నాయకుల వద్దకు సొమ్ము వచ్చిందనే ప్రచారం జోరుగా వినిపిస్తోంది. నమ్మకం ఉన్న నాయకుల వద్ద ఈ డబ్బు డంప్ చేశారని సమాచారం. పోలింగ్‌కు రెండురోజులకు ముందు రెండుగ్రామాల నుంచి మండలవ్యాప్తంగా ఆయా గ్రామాల్లో ఓటర్లకు డబ్బులు పంపిణీ చేస్తారని తెలిసింది. ఈ విషయం గురించి మండలంలో తీవ్ర చర్చ జరుగుతోంది.

ఏ ముఖంతో ఓట్లు అడుగుతాడో..!



గ్రామానికి రోడ్డు వేసిన తర్వాతే ఓట్లు అడుగుతామని వైసీపీకి చెందిన యువనేత హామీ ఇచ్చి ఏడాది గడిచినా అది కార్యరూపం దాల్చలేదు. 2019లో తెలుగుదేశం హయాంలో ఉరవ కొండ నుంచి ఇంద్రావతివరకూ ఏడు కిలోమీటర్ల రోడ్డు వేయడానికి రూ.3.54 కోట్ల నిధులు ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద మంజూరయ్యాయి. అప్పట్లో సాంకేతిక సమస్యల వలన పనులు ప్రారంభించలేదు. గత ఏడాది ఆగస్టులో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి తనయుడు రహదారి నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగంలో రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసిన తర్వాతనే ఓట్లు అడుగుతామని హామీ ఇచ్చారు. కానీ రోడ్డు పనులు ప్రారంభం కాలేదు. రహదారి అధ్వానంగా ఉండటంతో ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరి ఇప్పుడు ఎన్నికల సీజన్ కాబట్టి ఏముఖం పెట్టుకుని ఆ యువనేత ఓట్లు అడుగుతాడోనని ఆ ప్రాంత ప్రజలు ఎదురు చూస్తున్నారు.

- ఉరవకొండ

కాడెడ్ల నుంచి హస్తం గుర్తు దాకా..

స్వతంత్ర భారతవనిలో జరిగిన ఎన్నికలను పరిశీలిస్తే ఎన్నో మార్పులు వచ్చాయి. పోటీ చేసే రాజకీయ పార్టీల గుర్తుల్లో సైతం పెను మార్పులు వచ్చాయి. 1952లో తొలిసారి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ గుర్తు కాడెడ్లు. ఈ గుర్తుతోనే దేశమంతా ఎన్నికల బరిలో నిలిచింది. ఆ తరువాత ఆ పార్టీ చీలిపోయి కాంగ్రెస్ (ఇందిరా)గా ఏర్పడింది. అప్పుడు దానికి ఆవు, దూడ గుర్తు కేటాయించారు. ఇదే గుర్తింపుతో 1971ఎన్నికల్లో పోటీచేశారు. ఆ తరువాత చీలిపోయిన కాంగ్రెస్ విలీనమై భారత జాతీయ కాంగ్రెస్ పేరుతో ఏర్పడింది. అప్పుడు దానికి హస్తం గుర్తును కేటాయించారు. 1977నుంచి హస్తం గుర్తుతో కాంగ్రెస్ ఎన్నికల బరిలో నిలుస్తోంది.

పీడీఎఫ్‌కు మొదట 'హస్తం'

1952సార్వత్రిక ఎన్నికల సమయంలో కమ్యూనిస్ట్ పార్టీపై నిర్బంధం ఉండటంతో పీడీఎఫ్ పేరుతో బరిలో నిలిచారు. వీరికి స్వాతంత్ర అభ్యర్థికి కేటాయించే హస్తం గుర్తు కేటాయించారు. ఆ తరువాత సీపీఐకి కంకి, కొడవలి, సీపీఎంకు సుత్తి, కొడవలి, నక్షత్రం గుర్తులను కేటాయించారు. ఇవే గుర్తులతో ఆయా పార్టీలు ఎన్నికల బరిలో నిలుస్తున్నారు.

ఏం జరిగిందో..!

స్వతంత్ర అభ్యర్థుల నామినేషన్ల తిరస్కరణ


అధికార పార్టీ నాయకుడి ఒత్తిడే కారణమా?



రాప్తాడు, ఏప్రిల్ 26: ఎన్నికల్లో వైసీపీ ఓట్లు చీల్చే స్వతంత్ర అభ్యర్థుల నామినేషన్లను అధికార పార్టీ ఒత్తిళ్లతో అధికారులు తిరస్కరించారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సోదరుడు తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి శుక్రవారం నామినేషన్ స్క్రూట్నీ కార్యక్రమానికి తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లాడు. అధికారులపై ఒత్తిడి పెట్టి స్వతంత్ర అభ్యర్థులు సానే ఉమారాణి, ప్రకాష్‌రెడ్డి నామినేషన్లు తిరస్కరింపజేశారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కనుముక్కల గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్యే సానే చెన్నారెడ్డి కుమార్తె సానె ఉమారాణి రాప్తాడులో స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు. అంతకుముందే తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి ఉమారాణి ఇంటికి వెళ్లి నామినేషన్ వేయవద్దని చెప్పాడు. మాకు మీరు ఏం చేశారని పోటీకి దూరంగా ఉండాలని ఈ సందర్భంగా ఆమె రాజశేఖర్‌రెడ్డిని నిలదీసినట్లు సమాచారం. ఉమారాణి పోటీలో ఉంటే చెన్నేకొత్తపల్లి మండలంలో కొన్ని వైసీపీ ఓట్లు చీలే అవకాశం ఉంది. అందువలన తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి ఆ నామినేషన్ తిరస్కరింపచేశారని అనుమానం వ్యక్తమవుతోంది. రాప్తాడు మండలం లింగనపల్లి గ్రామానికి చెందిన కె. ప్రకాష్‌రెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు. వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పేరు కూడా ప్రకాష్‌రెడ్డే. ప్రకాష్‌రెడ్డి పేరు గల స్వతంత్ర అభ్యర్థి పోటీలో ఉంటే పేరు వలన కొన్ని వైసీపీ ఓట్లు చీలే అవకాశం ఉందని ఆ నామినేషన్‌ను కూడా తిరస్కరింప చేసినట్లు అనుమానం వ్యక్తం అవుతోంది. అలాగే బోగినేపల్లి గ్రామానికి చెందిన శ్రీరెడ్డి సునీతమ్మతో వైసీపీ నాయకులు స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేయించారు. టీడీపీ అభ్యర్థి పేరు పరిటాల సునీత కావడంతో, స్వతంత్ర అభ్యర్థి శ్రీరెడ్డి సునీతమ్మ పోటీలో ఉంటే పేరు తికమకతో కొన్ని టీడీపీ ఓట్లు చీలే అవకాశం ఉందని భావించి పోటీలో నిలిపినట్లు తెలిసింది. అయితే శ్రీరెడ్డి సునీతమ్మ నామినేషన్‌ను ఎన్నికల అధికారులు ఏదో కారణంతో తిరస్కరించారు. నామినేషన్లు తిరస్కరణకు గల కారణాలు రిటర్నింగ్ అధికారి వసంత్‌బాబు తెలపలేదు.

నారా లోకేశ్‌కు బీవీ థాంక్స్

అనంతపురం, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మీడియా కో-ఆర్డినేటర్‌గా నియమితులైన బీవీ వెంకటరాముడు ఆ పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేశ్‌ను శుక్రవారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో కలిశారు. టీడీపీ రాష్ట్ర మీడియా కో-ఆర్డినేటర్‌గా తనను నియమించినందుకు ఆయన లోకేశ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి చెందిన బీవీ వెంకటరాముడు రెండున్నర దశాబ్దాలుగా పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తున్నారు. జిల్లా ప్రచార కార్యదర్శిగా, యువగళం మీడియా కో-ఆర్డినేటర్ గా ఆయన పార్టీకి సేవలందించారు. ఈ సందర్భంగా బీవీ వెంకటరాముడు 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ ఒక సామాన్య కార్యకర్తగా పార్టీకి పని చేస్తున్న తనను గుర్తించి పార్టీ రాష్ట్ర మీడియా కో-ఆర్డినేటర్‌గా నియమించినందుకు పార్టీ అధినేత చంద్రబాబునాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడుకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో... మీడియాను సమన్వయం చేసుకుంటూ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడమే లక్ష్యంగా పని చేస్తానన్నారు.



నారా లోకేశ్‌తో బీవీ వెంకటరాముడు



పచ్చ పార్శ్వనాథ ఆలయం



కొరియన్ టౌన్‌షిప్

జన కేతనం

ఆంధ్రజ్యోతి

అనంతపురం శ్రీ సత్యసాయి

శనివారం 27 ఏప్రిల్ 2024

రాయలేలిన పెనుకొండ




కియ ట్రయల్ రన్ ప్రారంభిస్తున్న నాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

ఆంధ్రభోజుడు శ్రీకృష్ణదేవరాయల పేరు చెప్పగానే పెనుకొండ గుర్తుకొస్తుంది. విజయనగర రాజుల రెండో రాజధానిగా విలసిల్లిన పెనుకొండ చరిత్ర ఘనమైనది. రాయల రాజ్యంలో ఇక్కడ వజ్ర వైఢూర్యాల రాసులతో కళకళలాడినట్లు చరిత్ర చెబుతోంది. శిల్పకళా క్షేత్రాలు, కోట గోడలు, ఆలయాలతో పాటు బాబయ్యదర్గా, గగనమహల్, జైనదేవాలయం, కొండపై ఖిల్లా, శ్రీకైలాసం లాంటి ఎన్నో విశిష్టతలు కలిగి ఉంది. భూస్వామ్య వ్యవస్థపై తిరుగుబాటు చేసిన పోరాట యోధులకు జన్మనిచ్చిన గడ్డ ఇది. తర్వాత రాజకీయ చిత్రపటంలో పెనుకొండ ఫ్యాక్షన్ రాజకీయాలకు కేంద్రబిందువయింది. చివరిలో గత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చొరవతో 'కియ' కార్ల పరిశ్రమ రావడంతో పెనుకొండ ఘనత మరోసారి చరిత్ర పుటల్లోకి ఎక్కింది. పారిశ్రామికీకరణతో పెనుకొండ రూపురేఖలే మారిపోయి పూర్వ వైభవం వచ్చింది.



కియ పరిశ్రమ

- నాడు ఫ్యాక్షన్ ముద్ర.. నేడు ప్రగతి జాడ
- దక్షిణ కొరియా పెట్టుబడుల వరద
- ప్రపంచ కార్ల దిగ్గజం కియ రాకతో పూర్వ వైభవం
- పారిశ్రామిక హబ్‌గా కొత్త అధ్యాయం
- భూముల ధరలకు రెక్కలు
- కరువు నేలపై కృష్ణమ్మ పరవళ్లు
- చెరువులకు జలసిరి.. వ్యవసాయానికి పునరుజ్జీవం



ఖిల్లా

హిందూపురం/పెనుకొండ ఏప్రిల్ 26 : విజయనగర రాజుల రెండో రాజధాని, అగ్రగణ్యుడు శ్రీకృష్ణదేవరాయలు ఏలిన గడ్డ పెనుకొండ. నాడు వజ్ర వైఢూర్యాల రాసులతో పాటు కళలు, కళాఖండాలతో కళకళలాడిన పెనుకొండ ఆనవాళ్లు నేటికి చెక్కుచెదరలేదు. ఇలాంటి గడ్డపై మూడు దశాబ్దాల పాటు రాజకీయ ఆధిపత్యం కోసం ఫ్యాక్షన్, వర్గకక్షలతో రతనాలసీమలో రక్తం ఏరులైపారింది. ఒకనాడు ఫ్యాక్షన్ రాజకీయాలకు పెట్టింది పేరైన పెనుకొండ, నేడు పారిశ్రామిక, పర్యాటక హబ్‌గా మారి ప్రశాంత వాతావరణంలో ప్రపంచ పెట్టుబడులను ఆకర్షిస్తుంది. ప్రముఖ దక్షిణ కొరియా కార్ల పరిశ్రమ కియ రాకతో ప్రపంచ పటంలో గుర్తింపు పొందుతోంది. విదేశీ, స్వదేశీ సంస్కృతులను కలబోసుకుని అభివృద్ధి వైపు పరుగులు పెడుతోంది. ఓ వైపు పారిశ్రామిక అభివృద్ధి మరో వైపు వ్యవసాయ ప్రమాణాలను పెంచుతూ ముందుకు దూసుకుపోతుంది. కరువు కటాకాలకు అల్లాడి వలసలు వెళ్లిన వారు సైతం కృష్ణమ్మ పరవళ్లతో వెనుదిరిగి వస్తున్నారు. 1952 మొదటి సారిగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో స్వతంత్ర్య అభ్యర్థి వెంగళమ్మ చెరువు లక్ష్మీనారాయణరెడ్డి ఎన్నికయ్యారు. నియోజకవర్గంలో పోలింగ్ స్టేషన్లు 265, మొత్తం ఓటర్లు 2,33,687 మంది ఉన్నారు. ఇందులో పురుషులు 1,17,311, మహిళలు 1,16,372, ఇతరులు 3 ఉన్నారు. నియోజకవర్గం 3,49,593.27ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉంది.

గెలిచిన ఎమ్మెల్యేలు

సంవత్సరం	విజేత	పార్టీ
1952	వి. లక్ష్మీనారాయణరెడ్డి	ఇండిపెండెంట్
1957	చితంబరరెడ్డి	కాంగ్రెస్
1962	నర్సిరెడ్డి	ఇండిపెండెంట్
1967	ఎన్.రెడ్డి	కాంగ్రెస్
1972	ఎస్‌డీ నారాయణరెడ్డి	కాంగ్రెస్
1978	ఎస్. నారాయణరెడ్డి	కాంగ్రెస్
1983	ఎస్. రామచంద్రారెడ్డి	ఇండిపెండెంట్
1985	ఎస్. రామచంద్రారెడ్డి	టీడీపీ
1989	ఎస్. చంద్రారెడ్డి	కాంగ్రెస్
1991	ఎస్‌వీ రమణారెడ్డి	కాంగ్రెస్
1994	పరిటాల రవీంద్ర	టీడీపీ
1996	పరిటాల రవీంద్ర	టీడీపీ
1999	పరిటాల రవీంద్ర	టీడీపీ
2004	పరిటాల రవీంద్ర	టీడీపీ
2005	పరిటాల సునీత	టీడీపీ
2009	బీకే పార్థసారథి	టీడీపీ
2014	బీకే పార్థసారథి	టీడీపీ
2019	శంకరనారాయణ	వైసీపీ

రూ.13వేల కోట్లతో పెనుకొండ వద్ద కియ కార్ల, అనుబంధ పరిశ్రమలు, హంద్రీనీవా ప్రాజెక్ట్, గార్మెంట్స్ పరిశ్రమలు ఏర్పాటయ్యాయి. హంద్రీనీవాతో చెరువులకు నీటి రాకతో చెరువులకు జలసిరి వచ్చి కరువు నేలలో పసిడి పంటలు పండుతున్నాయి. నీరు రావడంతో పెనుకొండ వైపు ప్రపంచ దేశాల పారిశ్రామిక వేత్తలు పరిశ్రమలు ఏర్పాటు కోసం పెట్టుబడులకు తొంగి చూస్తున్నాయి.

నీళ్లే ప్రధాన సమస్య

నియోజకవర్గంలో గోరంట్ల మినహా నాలుగు మండలాలకు హంద్రీనీవా మడకశిర ఉప కాలువ అనుసంధానంగా ఉంది. అయినా ప్రధానంగా చెరులన్నింటికి నీరు నింపకపోవడంతో సాగు, తాగు నీరు సమస్య ఉంది. ప్రధానంగా గోరంట్ల, పరిగి, రొద్దంలో తాగు నీటి సమస్య అధికంగా ఉంది. నియోజకవర్గంలో వర్షాధార పంటలపైనే రైతాంగం ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. రెండు దశాబ్దాలుగా చెరువులకు నీరులేక రైతులు, కూలీలు వసలు వెళ్లారు. గోరంట్ల మండలానికి హంద్రీనీవా ద్వారా కృష్ణాజలాలు ఇవ్వాలన్న ప్రతిపాదన దశలోనే ఉంది. పెనుకొండను ప్రపంచ పర్యాటక రంగంగా అభివృద్ధి చేయాలని 2010 నుంచే శ్రీకృష్ణదేవరాయలు ఉత్సవాలు అంత్యంత వైభవంగా నిర్వహించారు. నేటికీ ఇచ్చిన హామీలను పాలకులు పూర్తి చేయలేక పర్యాటకులను ఆకర్షించలేకపోతోంది. పెనుకొండ వద్ద రైల్వే ఫ్లైఓవర్, లేక అండర్‌బ్రిడ్జ్ నిర్మాణం, గోరంట్ల, సోమందేపల్లిలో ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలు లేవు. చేనేతలకు ఆదరణ కరువై పవర్‌లూమ్స్ వైపు మళ్లాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. పరిశ్రమలు వచ్చినా నిరుద్యోగ సమస్యకు మాత్రం చెక్ పడలేదు.

ప్రపంచ పటంలో పెనుకొండను చూపిన కియ

తెలుగుదేశం హయాంలో అప్పటి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఉమ్మడి అనంత జిల్లాను అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ప్రపంచ ప్రసిద్దిగాంచిన కియా పరిశ్రమను పెనుకొండకు తీసుకొచ్చారు. దీంతో పెనుకొండ పేరును ప్రపంచ పటంలో కియా నిలిపిందనడంలో సందేహం లేదు. 2016లో రూ.13వేల కోట్లతో కియా పరిశ్రమను స్థాపించారు. అప్పట్లో చంద్రబాబు తీసుకున్న నిర్ణయం, ఆయన మీదున్న నమ్మకంతో కియా పరిశ్రమ యజమాని ఇక్కడ పరిశ్రమ పెట్టడానికి ముందుకొచ్చారు. ఒప్పందం ప్రకారం భూమిని ఇవ్వడంతోపాటు నీటిని అందించడం మౌళిక సదుపాయాలు ప్రభుత్వం నుంచి అనుమతులను వేగవంతం చేయించారు. చెప్పిన సమయానికంటే ముందుగానే వారికి అప్పగించడంతో శరవేగంగా కియా పరిశ్రమ ప్రారంభమైంది. దీనివల్ల కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన నాసెన్, బెల్, ఎయిర్‌బస్ సంస్థలు కూడా పెనుకొండ నియోజకవర్గానికి తరలివచ్చాయి. దీంతోపాటు కియా అనుబంధ పరిశ్రమలుకూడా ఇక్కడ కొన్ని ఏర్పాటు చేశారు. ఈ పరిశ్రమ రాకతో ఎకరా భూమి వేలల్లో ఉండగా ప్రస్తుతం కోట్లకు చేరింది. దీనివల్ల ఈ ప్రాంతంలోని జీవన ప్రమాణాలు, స్థితిగతులు ఒక్కసారిగా మారిపోయాయి. ప్రత్యక్షంగా, పరోక్షంగా 50వేల మందికి ఉపాధి కల్పించింది. దీనివల్ల పెనుకొండ నియోజకవర్గ రూపురేఖలు మారాయని చెప్పవచ్చు.

చారిత్రకత, పర్యాటక ప్రదేశాలు

పెనుకొండ శ్రీకృష్ణదేవరాయల వేసవి విడిదిగా చరిత్రకెక్కింది. ఇక్కడ ప్రధానమైన శిల్పకళా క్షేత్రాలు, కోటగోడలు, ఆలయాలతో పాటు బాబయ్యదర్గా, గగనమహల్, దక్షిణ భారతంలోని జైనదేవాలయం, కొండపై ఖిల్లా,

గగన్‌మహల్, శ్రీకైలాసం, గుడిపల్లి సజ్జగంట రంగనాథస్వామి, గోరంట్లలో మాదవరాయుల దేవస్థానం, రుద్రపాదం, కుంభకర్ణ ప్రాజెక్టులు ఉన్నాయి.



గొల్లపల్లి రిజర్వాయర్‌తో సస్యశ్యామలం

ఒకప్పుడు తాగునీటికి కూడా కటకటలాడే ఈ ప్రాంతం ఎక్కడచూసినా వర్షాలుపడక, పంటలు పెట్టక అడవుల్లా మారిన భూములు దర్శనమిచ్చేవి. అలాంటి భూములను సస్యశ్యామలం చేయాలన్న సంకల్పంతో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గొల్లపల్లి రిజర్వాయర్ 2016లో నిర్మాణం పూర్తిచేశారు. అదేఏడాది డిసెంబర్‌లో కృష్ణాజలాలను రప్పించారు. దీనివల్ల ఒకవైపు ప్రపంచ ప్రసిద్దిగాంచిన కియా పరిశ్రమకు నీటిని అందించడంతోపాటు దశాబ్దాల కాలంగా తాగునీటి సమస్యతో తల్లడిల్లుతున్న హిందూపురం పట్టణానికి శాశ్వతంగా పరిష్కారం లభించింది. దీంతోపాటు పెనుకొండ, హిందూపురం, మడకశిర నియోజకవర్గాల చెరువులకు సాగునీటిని కూడా ఇక్కడి నుంచే అందించేందుకు శ్రీకారం చుట్టారు. దీని సామర్థ్యం 1.6 టీఎంసీలు కాగా 1టీఎంసీ సాగునీరుకు, 0.6టీఎంసీ కియా, హిందూపురానికి కేటాయించారు. దీని వల్ల వందలాది బోర్లలో సమృద్ధిగా నీరు వస్తున్నాయి. చెరువుల కింద పంటలుపండుతున్నాయి. వైసీపీ వచ్చాక రెండేళ్లుగా చెరువులకు నీరు ఇవ్వలేదు.

ప్రధాన సంస్థలు

ప్రాజెక్ట్, గాలిమరలు, సోలార్, పట్టుగుడ్ల ఉత్పత్తి కేంద్రం, పెనుకొండ రెవిన్యూ డివిజన్ కేంద్రంతోపాటు పలు డివిజన్ కార్యాలయాలు ఉన్నాయి.

పెను(కొండ) సంచలనం

పెనుకొండ నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి 18సార్లు ఎన్నికలు జరగగా రెండుసార్లు స్వతంత్ర అభ్యర్థులు, ఆరుసార్లు ఆవు, దూడ, ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందారు. ఎనిమిది సార్లు టీడీపీ అభ్యర్థులే గెలుపొందారు. 1994 నుంచి పరిటాల రవీంద్ర గెలుపుతో ప్రారంభమైన టీడీపీ ప్రభంజనం 2019 వరకు ఓటమి ఎరుగదు. పెనుకొండ నుంచి తొలి మంత్రి పదవి ఎన్టీఆర్ మంత్రి వర్గంలో 18 శాఖలు ఎస్.రామచంద్రరెడ్డికి వరించగా రెండోసారి పరిటాల రవీంద్ర కార్మికశాఖ మంత్రిగా పనిచేశారు. పెనుకొండ రాజకీయాలను మూడు దశాబ్దాల పాటు రామగిరి, ధర్మవరం, చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి మండలాల నాయకులే ప్రభావితం చేశారు.

ఫ్యాక్షన్ గడ్డపై శాంతి కుసుమాలు

పెనుకొండ అంటే ఫ్యాక్షన్ రాజకీయాలకు పెట్టింది పేరు. భూపెత్తందారుల నుంచి పేదలకు భూములు పంచాలన్న పోరాటయోధులకు జన్మనిచ్చిన గడ్డ ఇది. 1989 నుంచి ఇక్కడ రాజకీయ ఆధిపత్యం కోసం మూడు దశాబ్దాల పాటు ఫ్యాక్షన్ బీజం నాటుకుంది. ఈ ఫ్యాక్షన్ భూతంలో ఎందరో ఆసువులు బాశారు. పెనుకొండ నియోజకవర్గంలో సోమందేపల్లి, రొద్దం, పెనుకొండ, కనగానిపల్లి, రామగిరి, చెన్నేకొత్తపల్లి ఉండేవి. 2009లో నియోజకవర్గాల పునర్విభజనతో కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి, రామగిరి రాప్తాడులోకి విలీనం కాగా పెనుకొండలోకి పరిగి, గోరంట్ల మండలాలు కలిశాయి. ఈ నియోజకవర్గంలో రెండుసార్లు ఉపఎన్నికలు జరిగాయి. ఫ్యాక్షన్ భూతం క్రమంగా అంతరించిపోయి ప్రస్తుతం అభివృద్ధి పరుగులు పెడుతోంది. 1952 నుంచి ఇప్పటి వరకు 17 సార్లు ఎన్నికలు జరగగా మూడుసార్లు ఉప ఎన్నికలు జరిగాయి.

గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మాణంతో మలుపు

హంద్రీనీవాలో భాగంగా 2016లో గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మాణం పూర్తయింది. అదే ఏడాది డిసెంబరు నెలలో కృష్ణా జలాలను నాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విడుదల చేశారు. దీంతో పాటు కియ కార్ల పరిశ్రమ పెనుకొండ సమీపంలోని అమ్మవారిపల్లి, యర్రమంచి వద్ద ఏర్పాటైంది. ఈ పరిశ్రమకు అనుబంధంగా పెనుకొండ, సోమందేపల్లి, గోరంట్ల ప్రాంతాల్లో మరో 20 పరిశ్రమలు రావడంతో వేలకోట్ల రూపాయలు పెట్టుబడులు వచ్చిపడ్డాయి. పెనుకొండ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న భూములపై కియ ప్రభావం పడడంతో లక్షలు పలికే భూములు కోట్లలోకి చేరాయి. ఫలితంగా ఆకాశాన్ని తాకే మూడు, ఐదు అంతస్థుల భవనాల నిర్మాణాలతో పెనుకొండలో కియ కార్ల పరిశ్రమతో దక్షిణ కొరియా దేశస్థులు రాక సంఖ్య పెరిగింది. ప్రజల ఆర్థిక జీవనవిధానంలో పెనుమార్పులు వచ్చాయి.

పెనుకొండకు ప్రపంచ పెట్టుబడులు

2015లో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన నాసెన్, బెల్, ఎయిర్‌బస్‌లు పాలసముద్రం వద్ద ఏర్పాట్లకు ముందుకొచ్చాయి. 2016లో



అప్పనంగా..

- వైసీపీకి నగర నడిబొడ్డున స్థలం ధారాదత్తం
- 33 ఏళ్ల లీజుకు రెండెకరాల హెచ్చెల్సీ స్థలం
- వేగంగా అధికారపార్టీ కార్యాలయ నిర్మాణం
- జలవనరులశాఖ కార్యాలయం నిర్మాణం కలే !
- మూడు ముక్కలుగా హెచ్చెల్సీ ఎస్ఈ శాఖ

అనంతపురం క్లాక్‌టవర్, ఏప్రిల్ 26: నగర నడిబొడ్డున రూ.కోట్లు విలువ చేసే రెండెకరాల హెచ్చెల్సీ స్థలాన్ని ప్రభుత్వం వైసీపీకి ధారాదత్తం చేసింది. లీజు పేరిట 33ఏళ్లకు ఏడాదికి రూ.వెయ్యి ప్రకారం రెండెకరాలు కేటాయించింది. అయితే ప్రస్తుత మార్కెట్ రేట్ల ప్రకారం ఎకరం స్థలానికి కనీసం రూ.10లక్షలు చెల్లించే అవకాశం ఉంది. అలాంటిది ప్రభుత్వ పెద్దలు తమ పార్టీకి రెండెకరాలను కేవలం రూ.వెయ్యికి ఇవ్వడం వివాదాస్పదమవుతోంది. అసెంబ్లీలో 50శాతం కంటే ఎక్కువ సీట్లు ఉన్న పార్టీకి స్థలాన్ని కేటాయించవచ్చనే జీఓను వైసీపీ తనకు అనుకూలంగా మలుచుకుంది.

అడిగేదెవరు..?

అధికార పార్టీ హెచ్చెల్సీ స్థలాన్ని లీజు పేరుతో కొట్టేసి పార్టీ కార్యాలయం నిర్మిస్తున్నా అడిగేనాథుడే లేడు. గతంలో ప్రభుత్వ స్థలాలను రాజకీయ పార్టీల భవన నిర్మాణాలకు ఇచ్చేవారు కాదు. అయితే ప్రస్తుత ప్రభుత్వం పాత విధానాలకు స్వస్థి పలికి కొత్త విధానికి తెరలేపింది. ఎన్ని విమర్శలు వచ్చినా పట్టించుకోకుండా జలవనరుల శాఖ ఉన్నతాధికారులు అధికార పార్టీ కార్యాలయం నిర్మాణానికి స్థలాన్ని లీజు పేరుతో ముట్టజెప్పారు. మరోవైపు నగర నడిబొడ్డున హెచ్చెల్సీ కార్యాలయాన్ని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి విస్తరణ పేరుతో ఖాళీ చేయించారు. దీంతో హెచ్చెల్సీ కాలనీలోని మూడు గదుల్లోకి కార్యాలయాన్ని మార్చారు. రెండున్నరేళ్ల నుంచి కార్యాలయం ఇరుకు గదుల్లో నిర్వహిస్తున్నా ప్రభుత్వం హెచ్చెల్సీ కార్యాలయానికి స్థలం, నిధులు కేటాయించలేదు. అయితే సొంత పార్టీకి మాత్రం విశాలమైన భవనాలు నిర్మిస్తోంది. జిల్లాలో 2.85లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే అధికారి కార్యాలయానికి స్థలం, కార్యాలయం కేటాయించకపోవడం, నిర్మాణానికి నిధులు ఇవ్వకపోవడం దారుణమనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

మూడు ముక్కలుగా హెచ్చెల్సీ కార్యాలయం

హెచ్చెల్సీ కార్యాలయాన్ని మూడు ముక్కలు చేశారు. సుమారు 20ఎకరాలకు పైగా సొంత స్థలం ఉన్నా సొంత భవనం నిర్మించుకోలేని దుస్థితిలో హెచ్చెల్సీ శాఖ ఉంది. రెండేళ్ల కిందట తెలుగుతల్లి కూడలిలో ఉన్న హెచ్చెల్సీ ఎస్ఈ కార్యాలయాన్ని బలవంతంగా ఖాళీ చేయించారు. అక్కడ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నిర్మాణాలు చేపట్టారు. దీంతో హెచ్చెల్సీ కాలనీలో సొంత స్థలం ఉంది కదా అక్కడ కార్యాలయం నిర్మించుకోవచ్చు అని అనుకున్నారు. ఈ కాలనీలో ఎస్ఈ కార్యాలయాన్ని ఒక చోట, డిప్యూటీ ఎస్ఈ ఒక చోట, మిగిలిన సిబ్బంది, రికార్డుల కోసం ఒక గదిని కేటాయించారు. దీంతో హెచ్చెల్సీ ఎస్ఈ కార్యాలయం మూడు ముక్కలైనట్లయ్యింది. అయితే ఇంతవరకు సొంత భవనానికి సంబంధించి నిధులు, నిబంధనలు జారీ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆశాఖ ఉద్యోగులు వాపోతున్నారు. జలవనరుల శాఖ సీఈ కార్యాలయం నిర్మించాలని రెండెకరాల స్థలంలో కాంపౌండ్ వాల్ నిర్మించారు. మట్టి తవ్వారు ఇక అంతే ఒక్క అడుగూ ముందుకు పడలేదు. కానీ 9 నెలల కిందట ప్రారంభించిన వైసీపీ కార్యాలయం నిర్మాణం మాత్రం వేగంగా జరుగుతుండటం గమనార్హం.

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే...



ఉన్నతాధికారుల ఆదేశాలు, ఉత్తర్వుల మేరకు స్థలం కేటాయించారు. తెలుగుతల్లి కూడలిలో ఉన్న హెచ్చెల్సీ కార్యాలయాన్ని ఉన్నఫలంగా ఖాళీ చేయమన్నారు. దీంతో హెచ్చెల్సీ కాలనీలోని ఓ గదిలోకి కార్యాలయాన్ని మార్చాల్సి వచ్చింది. అప్పటి నుంచి ఎస్ఈ కార్యాలయాన్ని మూడు గదుల్లో వేర్వేరుగా నిర్వహిస్తున్నాం. జలవనరుల శాఖ, హెచ్చెల్సీ కార్యాలయం నిర్మాణానికి స్థలం, నిధుల కోసం ఉన్నతాధికారులకు పలు మార్లు లేఖలు రాశాం. అయితే ఇంతవరకు ఉన్నతాధికారులు నుంచి ఎటువంటి స్పందన రాలేదు.

- రాజశేఖర్, హెచ్చెల్సీ ఎస్ఈ



హెచ్చెల్సీ స్థలంలో వేగంగా నిర్మించిన వైసీపీ కార్యాలయం

శాసనసభ నియోజకవర్గానికి ఓ నంబర్...!

రాయదుర్గం: ప్రతి ఊరికి ఉత్తరప్రత్యుత్తరాలు నిర్వహించేందుకు ఓ పిన్‌కోడ్ ఉన్నట్లుగానే, ల్యాండ్‌లైన్, సెల్‌ఫోన్లకు ఓ నంబర్ ఉంటుంది. అదే పద్ధతిలో శాసనసభ నియోజకవర్గాలకు ఎన్నికల సంఘం ఓ నెంబర్‌ను కేటాయించింది. ఆ నెంబర్ ఆధారంగానే నియోజకవర్గాల నుంచి ఎన్నికల వివరాల సేకరణ, పోలింగ్ ఏర్పాట్లను నిర్వహిస్తారు. రాష్ట్ర ఎన్నికల సంఘం వెబ్ సైట్‌లో నియోజకవర్గానికి సంబంధించిన ఏదైనా సమాచారం తెలుసుకునేందుకు ఆ నెంబర్ తెలియజేయడం ఎంతో ముఖ్యం. ఉమ్మడి జిల్లాలోని 14 శాసనసభ నియోజకవర్గాలకు రాష్ట్ర ఎన్నికల సంఘం కేటా యించిన నెంబర్ల వివరాలు ముఖ్యంగా జిల్లాకు కేటాయించిన నెంబర్లలో వరుసగా రాయదుర్గం నుంచి ప్రారంభమై కదిరితో ముగుస్తాయి. 148- రాయదుర్గం, 149- ఉరవకొండ, 150-గుంతకల్లు, 151- తాడిపత్రి, 152- శింగనమల (ఎస్సీ), 153- అనంతపురం అర్బన్, 154- కళ్యాణదుర్గం, 155- రాప్తాడు, 156- మడకశిర (ఎస్సీ), 157- హిందూపురం, 158- పెనుకొండ, 159-పుట్టపర్తి, 160-ధర్మవరం, 161- కదిరి నియోజకవర్గాలు ఉన్నాయి. ఉదాహరణకు రాయదుర్గం నియోజకవర్గ ఎన్నికల వివరాలను రాష్ట్ర ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో చూడాలంటే 148-రాయదుర్గం నియోజక వర్గం అని నమోదు చేసి చూసుకోవాల్సి ఉంటుంది. ఎన్నికలకు సంబంధించిన కార్యకలాపాలను కూడా అధికారులు నియోజకవర్గాలకు కేటాయించిన నెంబర్ల ఆధారంగానే నిర్వహిస్తారు. ముందుగా నియోజకవర్గ సంఖ్యను రాసి తరువాత ఆ వివరాలను అధికారులు పొందుపరుస్తారు.

అప్పుడే మొదలైందా..!

తాడిపత్రిలో ఉద్రిక్తత...

తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 26: నామినేషన్ల స్క్రూటీని విషయంలో శుక్రవారం తాడిపత్రిలో ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన నామినేషన్ల పరిశీలనకు టీడీపీ తరఫున మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి, వైసీపీ తరఫున ఎమ్మెల్యే పెద్దారెడ్డి తనయుడు హర్షవర్ధన్‌రెడ్డి కార్యాలయానికి వెళ్లారు. నామినేషన్ పత్రాలను ఎవరికి వారు సరిచూసుకుంటున్నారు. ఇదే సమయంలో వైసీపీ సోషల్‌మీడియా యాక్టివిస్ట్ ప్రభాకర్ కార్యాలయంలోకి వెళ్లడానికి ప్రయత్నించాడు. నిబంధనలను ఉల్లంఘిస్తూ కార్యాలయంలోకి ఎలా వెళతావంటూ అక్కడే ఉన్న టీడీపీ శ్రేణులు అడ్డుకున్నాయి. దీంతో వైసీపీ కార్యకర్తలు ప్రభాకర్ వైపుగా వచ్చారు. ఇటు టీడీపీ శ్రేణులు, వైసీపీ శ్రేణులు ఎదురెదురుగా కేకలు, అరుపులతో ఆ ప్రాంతాన్ని భీతిగొలిపేలా చేశారు. స్థానికులు ఏం జరుగుతుందోనని భయాందోళనకు గురయ్యారు. డీఎస్పీ గంగయ్య ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది అక్కడి నుంచి ఇరువర్గాలను పంపించేయడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది.



తహశీల్దార్ కార్యాలయంలోకి వెళ్లడానికి ప్రయత్నిస్తున్న వైసీపీ మద్దతుదారులను అడ్డుకుంటున్న పోలీసులు

అనంతా.. పద్ధతి మార్చుకో..!

నీ స్వార్థం కోసం యువత జీవితాలను నాశనం చేయొద్దు : దగ్గుబాటి ప్రసాద్ ధ్వజం




ప్రొఫెషనల్స్ విత్ సీబీఎన్ పోస్టర్ విడుదల చేస్తున్న దగ్గుబాటి, ప్రచారంలో పాల్గొన్న దగ్గుబాటి శ్రీలక్ష్మి

అనంతపురం అర్బన్, ఏప్రిల్ 26: అనంత వెంకటరామిరెడ్డీ.. పద్ధతి మార్చుకో... నీ స్వార్థం కోసం యువత భవిష్యత్‌ను నాశనం చేయొద్దు - అని అనంత అర్బన్ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుబాటి వెంకటేశ్వరప్రసాద్ ధ్వజమెత్తారు. శుక్రవారం స్థానిక శ్రీనగర్ కాలనీలోని అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వం రెండు నెలల్లో మారబోతోందని, అనంత మునిగిపోతూ.. యువతను నట్టేట ముంచేస్తే ఎలా అని నిలదీశారు. వలంటీర్లను బలవంతంగా రాజీనామా చేయించి, వారిని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటే వారి భవిష్యత్ ఏమవుతుందో ఒక్కసారి ఆలోచించాలని హితవు పలికారు. అనంత వెంకటరామిరెడ్డిపై అనంత అర్బన్‌లోని వైసీపీ నాయకులు, కార్యకర్తలకు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని, ఈ పరిస్థితుల్లో ఓటమి తప్పదని తెలిసి వలంటీర్ల జీవితాలను పణంగా పెట్టి రాజకీయాలు చేయడం తగునా అని నిలదీశారు. టీడీపీ, తాము వలంటీర్లకు ఎప్పటికీ వ్యతిరేకం కాదని, వలంటీర్ వ్యవస్థను వైసీపీ నాయకులు పార్టీ కోసం వాడుకోవడాన్నే తాము తప్పుబడుతున్నామని అన్నారు. వలంటీర్లు ఎవరూ ఆందోళన చెందరాదని, టీడీపీ అధికారంలోకి రాగానే వారి వేతనం రూ.5వేల నుంచి రూ.10వేలకు పెంచుతామని చంద్రబాబు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఎవరి ఒత్తిడులకు తలొగ్గి రాజీనామాలు చేయొద్దని సూచించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ నూర్ మహ్మద్, నాయకులు దేవళ్ల మురళీ, మారుతీకుమార్ గౌడ్, ముక్తియర్ పాల్గొన్నారు.

శ్రీలక్ష్మి ప్రచారం: దగ్గుబాటి ప్రసాద్ సతీమణి శ్రీలక్ష్మి 10వ డివిజన్, చంద్రబాబునాయుడు కాలనీలో విస్తృతంగా ప్రచారం చేశారు. దగ్గుబాటి ప్రసాద్ నగరాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా ఉన్నారని, ఆయనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

పోస్టర్ విడుదల: ఐదేళ్లపాటు అంధకారంలో మగ్గుతున్న ఏపీలో తిరిగి వెలుగులు నింపేందుకు మేము సైతం అంటూ ప్రొఫెషనల్స్ విభాగం సభ్యులు రంగంలోకి దిగారు. ఇందులో భాగంగా ప్రొఫెషనల్స్ విత్ సీబీఎన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. శుక్రవారం స్థానిక శ్రీనగర్ కాలనీలోని అనంత అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఆ విభాగం పోస్టర్లను దగ్గుబాటి ప్రసాద్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆ విభాగం సభ్యులు నయీం, జగన్నాథ్, వినోద్, వెంకటేష్ పాల్గొన్నారు.

వెంకటశివుడు యాదవ్‌కు శుభాకాంక్షలు: టీడీపీ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన వెంకటశివుడు యాదవ్‌కు దగ్గుబాటి ప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం స్థానిక శ్రీనగర్ కాలనీలోని అనంత అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

నగరంలో విస్తృత ప్రచారం: నగరంలోని పలు డివిజన్లలో స్థానిక నాయకులు, కార్యకర్తలు విస్తృత ప్రచారం చేశారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ, టీడీపీ డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి పీఎం లక్ష్మీప్రసాద్, టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు స్వామిదాస్, టీడీపీ కురబ సాధికార సమితి రాష్ట్ర డైరెక్టర్ కురబ నారాయణస్వామిలు పలు కాలనీల్లో ప్రచారం నిర్వహించారు.

ఏఎస్ఆర్ నగర్‌లో ప్రచారం

అనంతపురంరూరల్: మండలంలోని ఎ.నారాయణపురం పంచాయతీ ఏఎస్ఆర్ నగర్‌లో టీడీపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. క్లస్టర్ ఇన్‌చార్జ్ డిష్‌నాగరాజు, మాజీ వైస్ సర్పంచు ఓబుళపతి, ఎంపీటీసీ నాగరాజు, తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రఘునాథ్ రాయల్, చలం ఇందులో పాల్గొన్నారు.



ఏఎస్ఆర్ నగర్‌లో టీడీపీ నాయకుల ప్రచారం

వైసీపీ పాలనలో రాష్ట్రం నాశనం

కూటమి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు పరిటాల సునీత, పార్థసారథి

అనంతపురంరూరల్, ఏప్రిల్ 26: వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రాన్ని సర్వనాశనం అయిందని టీడీపీ జనసేన, బీజేపీ కూటమి రాప్తాడు అభ్యర్థి పరిటాల సునీత, హిందుపురం పార్లమెంట్ అభ్యర్థి బీకే పార్థసారథి మండిపడ్డారు. తాము అధికారంలోకి రాగానే సమస్యలు పరిష్కరిస్తామన్నారు. శుక్రవారం మండలంలోని కక్కలపల్లి, కాట్నేకాలువ పంచాయతీల్లో వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజాశక్తినగర్ పలువురు వార్డు సభ్యులు, బీజేపీ కాలనీల్లో పలువురు వైసీపీ నాయకులు టీడీపీలోకి చేరారు. పరిటాల సునీత మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పార్టీలు, కులాలకు అతీతంగా పథకాలు అందిస్తామని హామీ ఇచ్చారు. బీకే మాట్లాడుతూ... అభివృద్ధిలో రాష్ట్రం 20ఏళ్ల వెనక్కు పోయిందన్నారు. మరోసారి వైసీపీకి అధికారం ఇస్తే మరో 20ఏళ్ల వెనక్కువెళ్లుతుందన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ జింక సూర్య నారాయణ, జనసేన నియోజకవర్గం అధ్యక్షుడు సాకే పవన్‌కుమార్, మాజీ సర్పంచు లక్ష్మినరసమ్మ, మాజీ ఎంపీటీసీ నారాయణస్వామి, కాట్నేకాలువ శీన, నరసింహులు, పూజారప్ప, శంకర్, వలి ప్రకాష్ పాల్గొన్నారు.

ధైర్యంగా టీడీపీలో చేరండి

రామగిరి : రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీ నుంచి టీడీపీలోకి రావాలనుకునే వారు ధైర్యంగా వచ్చి చేరాలని, వారికి తాము అండగా ఉంటామని పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ భరోసా ఇచ్చారు. శుక్రవారం మండలంలోని వెంకటాపురం, అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమాల్లో వీరి ఆధ్వర్యంలో పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు టీడీపీలో చేరారు. రామగిరి మండలం కొండాపురం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు టీడీపీలోకి చేరారు.

బండమీదపల్లిలో ప్రచారం

రాప్తాడు : టీడీపీ మండల ఇన్‌చార్జ్ ధర్మవరపు మురళి ఆధ్వర్యంలో మండలంలోని బండమీదపల్లిలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కన్వీనర్ కొండప్ప, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, గ్రామ కమిటీ అధ్యక్షుడు నారాయణస్వామి, గంగలకుంట రమణ, వెంకట్రాముడు, కిష్టా పాల్గొన్నారు.




వైసీపీ నుంచి టీడీపీలో చేరిన వారితో పరిటాల సునీత, బీకే పార్థసారథి, బండమీదపల్లిలో ప్రచారం చేస్తున్న ధర్మవరపు మురళి

నేటి నుంచి యోగా తరగతులు

అనంతపురం కల్చరల్, ఏప్రిల్ 26: వేసవి సెలవుల నేపథ్యంలో వివేకానంద యోగాకేంద్ర, అనంతపురం యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం నుంచి ఉచిత యోగా శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు వివేకానంద యోగాకేంద్ర అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 9 గంటలకు షిర్డీనగర్‌లోని వివేకానంద భవన్‌లో జిల్లా జడ్జి శ్రీనివాసులు ఈ తరగతులను ప్రారంభిస్తారన్నారు. ప్రతి రోజు ఉదయం 7 నుంచి 9 గంటల వరకు తరగతులు ఉంటాయని, 9 నుంచి 18 సంవత్సరాల మధ్య వయసు గల విద్యార్థులు ఈ తరగతులకు అర్హులని అన్నారు. రామ్‌నగర్, సోమనాథ్‌నగర్‌లోని బీఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ భవన్, అశోక్‌నగర్‌లోని సరస్వతి విద్యామందిర్, షిర్డీనగర్‌లోని వివేకానంద భవన్, కోవూర్‌నగర్‌లోని సీవీఆర్ స్కూల్, గుత్తి రోడ్డులోని మాంటిస్సోరీ స్కూళ్లల్లో ఈ తరగతులు నిర్వహిస్తామన్నారు. ఇవే తరగతుల్లో రాష్ట్రస్థాయి యోగా పోటీలకు సైతం శిక్షణ ఇస్తామని తెలిపారు. ఉచిత శిక్షణా తరగతుల్లో పాల్గొనదలచినవారు శనివారం ఉదయం వివేకానంద భవన్‌లో జరిగే ప్రారంభ కార్యక్రమంలో పాల్గొని పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు 99630 28694ను సంప్రదించాలన్నారు.

కూటమి తరఫున కులసంఘాల ప్రచారం

అనంతపురం ప్రెస్‌క్లబ్, ఏప్రిల్ 26: టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థుల విజయానికి పలు కుల, ప్రజాసంఘాల నాయకులు ప్రచారం చేపట్టారు. శుక్రవారం నగరంలో ఐఎంఎం వ్యవస్థాపక అధ్యక్షుడు మహబూబ్ బాషా ఆధ్వర్యంలో పలువురు కులసంఘాల నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో కార్పొరేటర్ బాబా ఫకృద్దీన్, టిప్పుసుల్తాన్ అధ్యక్షుడు జాకీర్, జనబలం నాయకులు పాల్గొన్నారు.

మట్కా బీటర్ అరెస్ట్

అనంతపురం క్రైం, ఏప్రిల్ 26: స్థానిక వెంకటరెడ్డి కాలనీకి చెందిన ఓ వ్యక్తి మట్కా రాస్తుండగా శుక్రవారం అరెస్ట్ చేసినట్లు త్రీటౌన్ పోలీసులు తెలిపారు. అతని నుంచి రూ. ఐదు వేలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

నేడు గురుకుల పాఠశాలల ప్రవేశ పరీక్ష

రామగిరి, ఏప్రిల్ 26: మండలంలోని మహాత్మాజ్యోతిబాపూలే బీసీ గురుకుల బాలుర బాలికల పాఠశాలల ఐదో తరగతి ప్రవేశానికి శనివారం ప్రవేశపరీక్ష నిర్వహిస్తున్నట్లు ననసకోట పాఠశాల ప్రిన్సిపాల్ హమీనా బేగం, పేరూరు పాఠశాల ప్రిన్సిపల్ ఓబులేశు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్ష ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉంటుందని, విద్యార్థులు పరీక్షా కేంద్రానికి గంట ముందే చేరుకోవాలని అన్నారు. ననసకోట గురుకుల పాఠశాలలో 630 మంది విద్యార్థులు, పేరూరు గురుకుల పాఠశాలలో 471 మంది విద్యార్థులు పరీక్షలు హాజరు అవుతున్నట్లు తెలిపారు.

మామిడిపండ్ల దుకాణాల్లో తనిఖీలు

అనంతపురం ప్రెస్‌క్లబ్, ఏప్రిల్ 26: మార్కెట్ యార్డు వద్దనున్న మామిడిపండ్ల దుకాణాల్లో ఫుడ్ ఇన్‌స్పెక్టర్ తస్లీమ్ ఆధ్వర్యంలో ఆ శాఖాధికారులు శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. మామిడిపండ్లు త్వరగా పండు దశకు రావడానికి కెమికల్స్ ఉపయోగిస్తుండటాన్ని గుర్తించి వారికి నోటీసులు అందించారు. అనంతరం ఆ పండ్లను సేకరించి ల్యాబ్ పంపారు. అదేవిధంగా ఫుడ్ లైసెన్సులు లేకుండా నిర్వహిస్తున్న ఆరు దుకాణాలకు హెచ్చరికలతో కూడిన నోటీసులు అందజేశారు.

చీనీకాయల ధర..

అనంతపురంరూరల్, ఏప్రిల్ 26: అనంతపురం వ్యవసాయ మార్కెట్‌లో శుక్రవారం చీనీకాయలు టన్ను గరిష్ఠంగా రూ.33 వేలు, కనిష్ఠంగా రూ.15 వేలు, సరాసరి రూ.24 వేలతో అమ్ముడుపోయినట్లు మార్కెట్ ఎంపిక శ్రేణి కార్యదర్శి జయలక్ష్మి తెలిపారు. మార్కెట్‌కు మొత్తంగా 873 టన్నుల చీనీకాయలు వచ్చాయన్నారు.

కందుకూరులో ఫ్లాగ్ మార్చ్

అనంతపురంరూరల్: మండలంలోని కందుకూరులో అనంతపురం డీఎస్పీ వెంకటశివారెడ్డి ఇటుకలపల్లి సీఐ రాఘవేంద్రరెడ్డి ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్, గ్రామసభ నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ.. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యమన్నారు.

వైసీపీ ఓటమి ఖాయం

కూటమి శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణి శ్రీ

గార్లదిన్నె, ఏప్రిల్ 26 : రాష్ట్రంలో టీడీపీ ప్రభంజనం ముందు వైసీపీ ఓడిపోయి.. కొట్టుకుపోవడం ఖాయమని శింగనమల నియోజకవర్గం టీడీపీ, జనసేనా, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణి శ్రీ అన్నారు. శుక్రవారం సాయంత్రం గార్లదిన్నెలో ద్విసభ్య కమిటీ సభ్యుడు ముంటిమడుగు కేశవరెడ్డితో కలసి నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె మాట్లాడారు. ఒక్కచాన్స్ అని అధికారంలోకి వచ్చిన జగన్... రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో సర్వనాశనం చేశాడని ధ్వజమెత్తారు. వివిధ కులాలకు చెందిన కార్పొరేషన్లకు రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, సబ్‌ప్లాన్ నిధులను దారిమళ్లి ఎస్సీ, ఎస్టీ యువత భవిష్యత్ నాశనం చేశాడన్నారు. జాబ్‌క్యాలెండర్ విడుదల చేస్తామని లక్షలాది మంది నిరుద్యోగుకు మోసం చేశామన్నారు. రాష్ట్ర సంక్షేమాన్ని మరచి ధనార్జనే ధ్యేయంగా రాష్ట్రంలో ఇసుక, మద్యం, భూ మాఫియాలు చేశారని తెలిపారు. ఇలాంటి సైకో ముఖ్యమంత్రిని ఇంటికి పంపే సమయం ఆసన్నమైందన్నారు. కార్యక్రమంలో నాయకులు గేటు క్రిష్టారెడ్డి, గుర్రం ఆదినారాయణ, అమ్మదిన్నె శాలిని, బండారు కిన్నెర శ్రీ, ఆవులకిష్ట, ఇల్లూరు రామాంజి, పసుపుల శ్రీరామిరెడ్డి, అమ్మదిన్నె శాలిని, దండు శ్రీనివాసులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిక

మండలంలోని కొప్పలకొండ ఎస్సీ కాలనీలో ముంటిమడుగు కేశవరెడ్డి ఆధ్వర్యంలో వైసీపీకి చెందిన పది కుటుంబాలు టీడీపీలో చేరాయి. కార్యక్రమంలో కొప్పలకొండ మాజీ సర్పంచు పుల్లన్న, ఎల్ఐసీ ఆదినారాయణ, వెంకటేసు పాల్గొన్నారు.



గార్లదిన్నెలో ప్రచారం నిర్వహిస్తున్న బండారు శ్రావణి శ్రీ

అర్బన్ నియోజకవర్గంలో ఏడు నామినేషన్ల తిరస్కరణ



అభ్యర్థుల నామినేషన్లను పరిశీలిస్తున్న కలెక్టర్

అనంతపురం క్రైం, ఏప్రిల్ 26: అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ఏడు నామినేషన్లను తిరస్కరించారు. ఈనెల 18 నుంచి 25 వరకు నామినేషన్లను స్వీకరించిన విషయం తెలిసిందే. మొత్తం 28 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు. కొందరు రెండు, మూడు సెట్ల చొప్పున మొత్తం 43 నామినేషన్లు దాఖలయ్యాయి. శుక్రవారం నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి గ్రంధి వెంకటేష్ సమక్షంలో స్క్రూటినీ నిర్వహించారు. ఏడుగురి అభ్యర్థుల నామినేషన్లను తిరస్కరించారు. 21 మంది నామినేషన్లను ఆమోదించారు. టీడీపీ అభ్యర్థిగా, స్వతంత్ర్య అభ్యర్థిగా రెండు నామినేషన్లు వేసిన షేక్‌అబ్దుల్ అజీజ్ ఫాం-బి ఇవ్వకపోవడంతో టీడీపీ తరఫున వేసి నామినేషన్, తగినంత ప్రతిపాదకులను చూపలేదనే విషయంలో రెండో నామినేషన్‌ను తిరస్కరించారు. టీడీపీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన శ్రీలక్ష్మి (దగ్గుపాటి ప్రసాద్ సతీమణి) ఫాం-బీ అందజేయకపోవడంతో తిరస్కరించారు.

రాప్తాడు: రాప్తాడు శాసనసభ స్థానానికి నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు నామినేషన్ల పత్రాలను శుక్రవారం రిటర్నింగ్ అధికారి పరిశీలించారు. వాటిలో 15 నామినేషన్లు ఆమోదించారు. 11నామినేషన్లు తిరస్కరించారు. టీడీపీ కూటమి అభ్యర్థి పరిటాల సునీత, వైసీపీ అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, కాంగ్రెస్ తరఫున ఆది ఆంధ్ర శంకరయ్య తదితరుల నామినేషన్లను ఆమోదించారు.

శింగనమల: శింగనమల నియోజకవర్గంలో శుక్రవారం నామినేషన్లు పరిశీలనలో ఆరు నామినేషన్లను తిరస్కరించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీను వెన్నెల శుక్రవారం తెలిపారు. మొత్తం 22 మంది అభ్యర్థులు 30 నామినేషన్లు వేశారన్నారు. టీడీపీ తరుపున డమ్మీ సెట్ వేసిన బండారు పవన్‌కుమార్, యువజన సమైఖ్య రైతు పార్టీ అభ్యర్థి చిన్నపెద్దన్న, స్వతంత్ర అభ్యర్థులు డి.రామాంజినేయు, రవి, శంకర్, ప్రకాశ్ నామినేషన్లను తిరిష్కరించినట్లు తెలిపారు. 16 మంది అభ్యర్థుల నామినేషన్లను ఆమోదించినట్లు తెలిపారు.

ఆర్టీసీ బస్సు బోల్తా

కళ్యాణదుర్గంరూరల్, ఏప్రిల్ 26: మండలంలోని మల్లికార్జునపల్లి గేటు వద్ద ఆర్టీసీ బస్సు బోల్తా పడిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన మేరకు 50 మంది ప్రయాణికులతో ఆర్టీసీ బస్సు బళ్లారి నుంచి కళ్యాణదుర్గం వైపు వస్తుండగా మల్లికార్జునపల్లి గేట్ వద్ద బర్రె అడ్డు రావడంతో తప్పించబోయి రోడ్డు పక్కన వున్న కల్వర్టును ఢీకొని బోల్తా పడింది. బస్సులో వున్న ప్రయాణికులలో 20 మంది దాకా చిన్నపాటి గాయాలతో బయటపడ్డారు. గాయపడిన వారిలో గుండమ్మ, లక్ష్మీ, తులసమ్మ, కమలమ్మ, లక్ష్మీదేవి, రామాంజినేయులు, దుర్గమ్మ, ఎల్లమ్మ, సుల్తాన్, మహారాష్ట్రకు చెందిన నవనీల్, గజేంద్ర, సముదాన్ మరికొంతమంది ఉన్నారు. ఎలాంటి ప్రాణాపాయం లేకపోవడంతో అటు ప్రజలు, ఇటు అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. పట్టణ పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి జరిగిన ఘటనపై ఆరా తీశారు. అదే రోడ్లో వెళుతున్న టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు తనయుడు యశ్వంత్ ఘటనాస్థలానికి చేరుకుని గాయపడిన వారిని తమ వాహనాలతో పాటు ఆటోలో కూడా ప్రభుత్వాస్పత్రికు తరలించారు.



జోరుగా టీడీపీ ప్రచారం

అనంతపురంరూరల్, ఏప్రిల్ 26: మండలంలోని ఆకుతోటపల్లి గ్రామంలో పరిటాల కుటుంబ సభ్యులు ప్రచారం శుక్రవారం నిర్వహించారు. పరిటాల రవి సోదరి ఉష, చిన్న కోడలు తేజశ్వి విస్తృత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు పరిటాల సునీత ప్రచారం

చెన్నేకొత్తపల్లి : పరిటాల సునీత శనివారం మండలంలోని ఉప్పరవాండ్లపల్లికొట్టాల, బసినేపల్లి, నాగసముద్రం, ఎన్ఎస్‌గేటు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని టీడీపీ మండల కన్వీనర్ ముత్యాల్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటలకు ఉప్పవాండ్లపల్లి కొట్టాల నుంచి ఈ ప్రచారం ప్రారంభమవుతుందని, మండల నాయకులు, కార్యకర్తలు, పరిటాల అభిమానులు కార్యక్రమానికి తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

ముగిసిన రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ శిక్షణ శిబిరం

అనంతపురం క్లాక్‌టవర్, ఏప్రిల్ 26: వారం రోజులుగా స్థానిక అనంత క్రీడాగ్రామం ఆర్డీటీ స్టేడియంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ బాల, బాలికల జట్ల శిక్షణా శిబిరం శుక్రవారం ముగిసింది. ఆర్డీటీ గ్రాస్‌రూట్ లెవెల్ కో-ఆర్డినేటర్ వంశీకృష్ణ, ఏపీ రాష్ట్ర సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ సీఈఓ వెంకటేశులు, కార్యదర్శి నాగేంద్ర రాష్ట్ర బాల, బాలికల జట్ల క్రీడాకారులకు క్రీడాదుస్తులు పంపిణీ చేశారు. ఈనెల 28 నుంచి కర్ణాటక రాష్ట్రం తుముకూరులో జరిగే జూనియర్ జాతీయ సౌత్‌జోన్ సాఫ్ట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీల్లో ఈ జట్లు పాల్గొంటా యన్నారు. ఈ కార్యక్రమంలో పీడీలు లతాదేవి, రమేష్, కోచ్‌లు మహేష్, సింహాద్రి, లక్ష్మినారాయణ, వరుణ్, బద్రి, క్రీడాకారులు పాల్గొన్నారు.



ఏపీ రాష్ట్ర సాఫ్ట్‌బాల్ బాల, బాలికల జట్లు

కనులపండువగా రాములోరి చక్రస్నానం

ముగిసిన శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు

అనంతపురం కల్చరల్, ఏప్రిల్ 26: స్థానిక మొదటి రోడ్డులోని కాశీవిశ్వేశ్వర కోదండ రామాలయంలో శుక్రవారం రాములవారి చక్రస్నానాన్ని కనులపండువగా నిర్వహించారు. కాగా ఈనెల 17వ తేదీ నుంచి ఆలయంలో నిర్వహిస్తున్న శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు శుక్రవారంతో అట్టహాసంగా ముగిసాయి. ఈ సందర్భంగా ఉదయం హనుమద్ సమేత సీతారామ లక్ష్మణులకు వివిధ అభిషేకాలు నిర్వహించడతో పాటు ఆలయ ఆవరణంలో సుదర్శనహోమం నిర్వహించారు. అనంతరం రుత్వికుల వేదమంత్రోచ్చారణ నడుమ స్వామివార్ల ఉత్సవమూర్తులకు గంధాభిషేకం, వసంతోత్సవం, చక్రస్నానం నిర్వహించారు. బ్రహ్మోత్సవాల ముగింపు సూచికగా ధ్వజ అవరోహణ చేశారు. సాయంత్రం ఆలయంలో స్వామివార్లకు శాస్త్రోక్తంగా శయనోత్సవ సేవ నిర్వహించి ఉత్సవాలను ముగించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ రమేష్‌బాబు, అనువంశీకుడు హోసూరు రామసుబ్రహ్మణ్యం, ధర్మకర్తల మండలి సభ్యులు కల్పన, రాజేశ్వరి, వెంకటస్వామి, సురేష్‌బాబు, తిమ్మారెడ్డి, చంద్రశేఖర్, డి.సుబ్రహ్మణ్యం, ప్రధానార్చకుడు నరసింహ శాస్త్రి, పరమేష్, భక్తులు పాల్గొన్నారు.




చక్రస్నానం నిర్వహిస్తున్న పురోహితులు, స్వామిఅమ్మవార్లకు శయనోత్సవ సేవ

జేఈఈ మెయిన్స్‌లో 299వ ర్యాంకు

అనంతపురం విద్య, ఏప్రిల్ 26 : జేఈఈ మెయిన్ తుది ఫలితాల్లో విద్యార్థి శ్రావణ్ రామ్ 99.86 పర్సంటైల్‌తో జనరల్ ఈడబ్ల్యూఎస్ కేటగిరీలో 299 ర్యాంకు సాధించాడు. విద్యార్థి శ్రావణ్ 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకూ నగరంలోని లక్ష్మి సినర్జీ స్కూల్‌లో చదువుకున్నాడు. ఇంటర్ జయ విశ్వంబర కాలేజ్‌లో చదువుకున్నాడు. తండ్రి సత్యనారాయణ శర్మ ల్యాబ్ టెక్నీషియన్‌గా, తల్లి టీచర్‌గా పనిచేస్తున్నారు. స్కూల్, కళాశాల కరస్పాండెంట్స్, ప్రిన్సిపాళ్లు ఇచ్చిన ప్రోత్సాహంతో శ్రావణ్ బాగా చదవి మంచి ర్యాంకు సాధించినట్టు తండ్రి సత్యనారాయణ శర్మ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

జనసేనలో బీసీలకు అధిక ప్రాధాన్యం

అనంతపురం ప్రెస్‌క్లబ్, ఏప్రిల్ 26: జనసేన పార్టీలో బీసీలకు అధిక ప్రాధాన్యత ఉంటుందని జనసేన జిల్లా అధ్యక్షుడు టీసీ వరుణ్ అన్నారు. శుక్రవారం ఆ పార్టీ కార్యాలయంలో ఇటీవలే పార్టీలో చేరిన హిందూపురం బీసీ నేత ద్రోణా వెంకటేష్ వరుణ్‌ను కలిసి ఘనంగా సన్మానించారు. వరుణ్ మాట్లాడుతూ... అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పనిచేస్తే భవిష్యత్తులో తగిన గుర్తింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కాయగూరల లక్ష్మిపతి, జిల్లా కార్యదర్శులు కిరణ్‌కుమార్, ముప్పూరి కృష్ణ పాల్గొన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలోకి..

రాప్తాడు ఏప్రిల్ 26 : రాప్తాడుకు చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు టీడీపీలో చేరారు. శుక్రవారం అనంతపురం నగరంలో పరిటాల క్యాంపు కార్యాలయంలో పరిటాల సునీత సమక్షంలో వీరు టీడీపీలో చేరారు.

చెన్నేకొత్తపల్లి : మండలంలోని పులేటిపల్లి పంచాయతీ పరిధిలోని కోటంపల్లిలో పలువురు వైసీపీ కార్యకర్తలు టీడీపీలోకి చేరారు. శుక్రవారం అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో పరిటాల సునీత, ఎల్ నారాయణచౌదరి సమక్షంలో టీడీపీలోకి చేరారు. అలాగే కనగానపల్లి మండలం వేపకుంట గ్రామానికి చెందిన పలువురు టీడీపీలో చేశారు.

పీవీకేకే ఐటీ గణిత అధ్యాపకుల పుస్తకావిష్కరణ

అనంతపురంరూరల్, ఏప్రిల్ 26: మండలంలోని రుద్రంపేట సమీపంలోని పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాల హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగపు అధ్యాపకులు డా.నాగేశ్వరీ, రమ్య, లక్ష్మిప్రసన్న, జేఎన్‌టీయూ ప్రొఫెసర్ డా.కే జయలక్ష్మి కలసి గణిత శాస్త్రానికి సంబంధించి అప్లైడ్ న్యూమరికల్ మెథడ్స్ అనే పుస్తకాన్ని రచించారు. శుక్రవారం కళాశాలలో ప్రిన్సిపల్ బండి రమేష్‌బాబు తదితరులు ఆ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ప్రిన్సిపాల్ రమేష్‌బాబు మాట్లాడుతూ.. చాలామంది విద్యార్థులకు గణితమంటే కొంత భయం ఉంటుందని, విద్యార్థుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని సులభతరంగా అర్థమయ్యే విధంగా సంఖ్యాశాస్త్ర పద్ధతులను ఈ పుస్తకంలో అత్యంత సరళమైన విధానంలో విడమరచి విశదీకరించారన్నారు. ఈ పుస్తకం ఇంజినీరింగ్ విద్యార్థులతో పాటు ఎంఎస్సీ మ్యాథ్స్ చదివే విద్యార్థులకు ఉపయోగపడుతుందన్నారు. ఈ పుస్తకం అతి త్వరలో అందరికీ అందుబాటులోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రత్యేక అధికారి శ్రీనివాసులురెడ్డి, డీన్ సంతోష్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్

వైసీపీని సాగనంపుదాం

● టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్



ఎర్రగుడిలో మహిళా కార్యకర్తలతో పయ్యావుల కేశవ్

బెళుగుప్ప, ఏప్రిల్ 26: అరాచకపాలన సాగిస్తున్న వైసీపీని సాగనంపుదామని ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం పయ్యావుల కేశవ్ గ్రామాల్లో నెలకొన్న సమస్యలు తెలుసుకుంటూ అధికారంలోకి రాగానే పరిష్కరిస్తానని హామీనిస్తూ మండలంలో రోడ్‌షో నిర్వహించారు. గ్రామాల్లో ఆయన పర్యటనకు విశేష స్పందన లభించింది. కాలువపల్లిలో గజమాలతో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. స్థానిక కనకదాస విగ్రహానికి పూలమాలలు వేశారు. అన్ని వర్గాలను మాయమాటలు చెబుతూ జగన్‌రెడ్డి మోసపుచ్చారని విమర్శించారు. దళితులకు 26 పథకాలను రద్దు చేసి దళిత ద్రోహిగా మిగిలారన్నారు. బడుగు బలహీనవర్గాలను ఆదుకున్న ఘనత టీడీపీదేనన్నారు. ఈ ఐదేళ్లలో ఒక్క అభివృద్ధి పనైనా చేపట్టారా అని ప్రశ్నించారు. కేంద్రం నిధులతో పథకాలు చేపడుతూ సీఎం రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టారని అన్నారు. కూటమిని గెలిపిస్తే ప్రతి చెరువుకు నీరిచ్చి రైతాంగాన్ని ఆదుకుంటామని హామీనిచ్చారు. చెరువులకు నీరిస్తానని హామీనిచ్చిన విశ్వేశ్వరరెడ్డి మరిచారని అన్నారు. టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు. మండలంలోని ఎర్రగుడిలో కేశవ్ సమక్షంలో వైసీపీ నాయకులు ఆంజనేయులు రంగన్న టీడీపీలోకి చేరారు. పార్టీ కండువా వేసి వారికి ఆహ్వానించారు.

కాలువపల్లిలో వైసీపీకి షాక్: మండలంలోని కాలువపల్లిలో వైసీపీకి షాక్ తగిలింది. ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ సమక్షంలో వైసీపీ నాయకులు టీడీపీలోకి చేరారు. మోహన్, పవన్, విజయ్, తిప్పన్న, ఆంజనేయులు, ముర్లమ్మ, దినేష్, సంగప్ప, సాయిబాబా కుటుంబాలు చేరగా ఎమ్మెల్యే పార్టీ కండువా వేసి ఆహ్వానించారు.

సైకిల్‌కు ఓటువేసి కేశవ్‌ను గెలిపించాలి



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న విజయ సింహ

కూడేరు: రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని, సైకిల్ గుర్తుకు ఓటు వేసి పయ్యావుల కేశవ్‌ను గెలిపించాలని పయ్యావుల విక్రమ్ సింహ, విజయ సింహ పిలుపు నిచ్చారు. శుక్రవారం కూడేరులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతవెంకటరెడ్డి కాలనీ, ఎంఆర్‌ఓ కాలనీ, విఘ్నేశ్వర కాలనీ, తదితర కాలనీలో ప్రచారం సాగింది. అంతకు ముందు అరవకూరు గ్రామంలో సీతారామ గుడిని సందర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నేడు కాలవ పర్యటన వివరాలు

రాయదుర్గం, ఏప్రిల్ 26: టీడీపీ అభ్య ర్థి కాలవ శ్రీనివాసులు శనివారం బొమ్మనహాళ్ మండలంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించనున్నారు. ఉదయం 7.30 గంటలకు పట్టణంలోని 28వ వార్డులో, మధ్యాహ్నం 11.30 గంటలకు యాదవులతో ఆత్మీయసభ నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు బొమ్మనహాళ్ మండలంలోని బొల్లనగుడ్డం, 4 గంటలకు కళ్లుహోళ, 5 గంటలకు తారకాపురం, 6 గంటలకు కందేపల్లి గ్రామాలలో రోడ్‌షో నిర్వహించనున్నారు.

కర్ణాటకలో రోడ్డు ప్రమాదం.. యువరైతు దుర్మరణం



దేవేంద్ర (ఫైల్)

బొమ్మనహాళ్, ఏప్రిల్ 26: మండలంలోని హరేసముద్రం గ్రామానికి చెందిన దేవేంద్ర(34) అనే యువరైతు కర్ణాటక రాష్ట్రం ధావణగెరె వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందినట్లు గ్రామస్థులు, బంధువులు తెలిపారు. దేవేంద్రతో పాటు ఆ గ్రామానికి చెందిన గురులింగలు కలిసి కణేకల్లు మండలం ఎర్రగుంట గ్రామానికి చెందిన వెంకటేశు బొలెరో వాహనంలో మిరపను వేసుకొని కర్ణాటకలోని బ్యాడిగి మార్కెట్‌కు తీసుకెళ్లారు. మిరప విక్రయించి స్వగ్రామానికి తిరిగి వస్తుండగా గురువారం రాత్రి కర్ణాటకలోని దావణగెరె సమీపంలో ఆనగోడ వద్ద బొలెరో వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. వాహనంలో ఉన్న దేవేంద్ర అక్కడికక్కడే మృతి చెందాడు. గురులింగ తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన వ్యక్తిని బళ్లారి విమ్స్‌కు తరలించారు. దేవేంద్రకు భార్య జ్యోతి, కుమారుడు ఉన్నట్లు తెలిపారు.

ఆర్టీసీ బస్సు బోల్తా - తప్పిన ప్రమాదం



బోల్తా పడిన ఆర్టీసీ బస్సు

కళ్యాణదుర్గంరూరల్, ఏప్రిల్ 26: మండలంలోని మల్లికార్జునపల్లి గేటు వద్ద ఆర్టీసీ బస్సు బోల్తా పడిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన మేరకు 50 మంది ప్రయాణికులతో ఆర్టీసీ బస్సు బళ్లారి నుంచి కళ్యాణదుర్గం వైపు వస్తుండగా మల్లికార్జునపల్లి గేట్ వద్ద బర్రె అడ్డు రావడంతో తప్పించబోయి రోడ్డు పక్కన వున్న కల్వర్టును ఢీకొని బోల్తా పడింది. బస్సులో వున్న ప్రయాణికులలో 20 మంది దాకా చిన్నపాటి గాయాలతో బయటపడ్డారు. గాయపడిన వారిలో గుండమ్మ, లక్ష్మీ, తులసమ్మ, కమలమ్మ, లక్ష్మీదేవి, రామాంజినేయులు, దుర్గమ్మ, ఎల్లమ్మ, సుల్తాన్, మహారాష్ట్రకు చెందిన నవనీల్, గజేంద్ర, సముదాన్ మరికొంతమంది ఉన్నారు. ఎలాంటి ప్రాణాపాయం లేకపోవడంతో అటు ప్రజలు, ఇటు అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. పట్టణ పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి జరిగిన ఘటనపై ఆరా తీశారు. అదే రోడ్లో వెళుతున్న టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు తనయుడు యశ్వంత్ ఘటనాస్థలానికి చేరుకుని గాయపడిన వారిని తమ వాహనాలతో పాటు ఆటోలో కూడా ప్రభుత్వాస్పత్రికు తరలించారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

కణేకల్లు, ఏప్రిల్ 26: మండలంలోని మాల్యం వద్ద ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు సెబ్ సీఐ మురళీకిషోర్, ఎస్ఐ ప్రసాద్‌రావు తెలిపారు. స్థానిక వేదవతి హగరి నుంచి ఎద్దుల బండ్ల ద్వారా ఇసుకను ఒక చోటుకు తరలించి అక్కడ నుంచి ట్రాక్టర్ల ద్వారా ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారన్న సమాచారంతో శుక్రవారం తాము మాల్యం వద్ద ఇసుకను తీసుకెళుతున్న రమేష్ అనే వ్యక్తికి సంబంధించిన ట్రాక్టర్‌ను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు. సొల్లాపురం గ్రామంలో కర్ణాటక మద్యం విక్రయిస్తున్న ప్రసాద్ అనే వ్యక్తిని పట్టుకుని 112 హైవార్డ్స్ టెట్రాప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

గడ్డి వాముల దగ్ధం

పామిడి, ఏప్రిల్ 26: మండలంలోని కత్రిమల గ్రామంలో మూడు గడ్డివాములు శుక్రవారం అగ్నికి ఆహుతయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు... కత్రిమల గ్రామానికి చెందిన వెంకట్రామిరెడ్డి, పెద్దన్న, ప్రతాప్ రెడ్డికి చెందిన గడ్డివాములకు ఉన్నపలంగా మంటలు వ్యాపించాయి. రూ.1.5లక్ష నష్టం వాటిల్లినట్లు బాధితులు వాపోయారు. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

కూడేరు, ఏప్రిల్ 26: కూడేరు మండలం జల్లిపల్లిలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో తీవ్రంగా గాయపడిన జ్యోతి చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పది రోజుల క్రితం జరిగిన అగ్ని ప్రమాదంలో గాయపడిన జ్యోతి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది.



అమిలినేనికి హారతి పడుతున్న మహిళలు



మహిళలకు కరపత్రాలు పంచుతున్న సురేంద్రబాబు

దుర్గం మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

● ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని

కళ్యాణదుర్గం, ఏప్రిల్ 26: కళ్యాణదుర్గం మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు హామీ ఇచ్చారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని 13, 14 వార్డుల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అమిలినేనికి ప్రజలు పూలవర్షం కురిపించి ఘన స్వాగతం పలికారు. అనంతరం రోడ్ షో, ర్యాలీలో పాల్గొన్నారు. అమిలినేని మాట్లాడుతూ పట్టణ ప్రజల నుంచి మున్సిపల్ అధికారులు పన్నులు కట్టించుకుంటున్నారే గానీ అభివృద్ధి శూన్యంగా మారిందని విమర్శించారు. కాలనీల్లో ఎక్కడ చూసినా చెత్తా చెదారం, దుర్వాసన వెదజల్లుతోందని అన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఒక్క అడుగు కూడా అభివృద్ధి చేయలేదంటే వారికి పట్టణంపై ఎంత ప్రేమ ఉందో అర్థమవుతోందన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే పట్టణంతో పాటు పల్లె ప్రాంతాల్లో కూడా ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే కాకుండా ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. పట్టణ ప్రజలందరూ వైసీపీ పాలనపై విసుగు చెందారని, చంద్రబాబు నాయుడు పాలన కోరుకుంటున్నారన్నారు. మే 13న టీడీపీని ఆదరించి అఖండ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

టీడీపీలోకి న్యాయవాదుల చేరిక: కళ్యాణదుర్గం మండలం తూర్పు కోడిపల్లి గ్రామంలోని వైసీపీకి చెందిన న్యాయవాది దేవేంద్రతో పాటు పలువురు లాయర్లు శుక్రవారం టీడీపీలోకి చేరారు. వీరందరికి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు పార్టీ కండువావేసి సాదరంగా ఆహ్వానించారు. తూర్పు కోడిపల్లికి చెందిన 21 వైసీపీ కుటుంబాలు, కళ్యాణదుర్గం మున్సిపాలిటీ మారెంపల్లిలోని 31 వైసీపీ కుటుంబాలు టీడీపీలోకి చేరారు. ప్రజావేదిక వద్ద వీరందరికీ అమిలినేని పార్టీ కండువాలు వేశారు. అనంతరం అమిలినేని మాట్లాడుతూ టీడీపీపై రోజురోజుకు ఆదరణ పెరుగుతోందన్నారు. ఆ ఆదరణతోనే టీడీపీ అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పట్టణానికి చెందిన న్యాయవాదులంతా టీడీపీకి మద్దతు ఇస్తూ పార్టీలోకి చేరడం హర్షించతగ్గ విషయమన్నారు. మనందరి ధ్యేయం టీడీపీ గెలుపే లక్ష్యమన్నారు. ప్రతి ఒక్కరు చంద్రబాబు నాయుడు పాలన కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. టీడీపీ ప్రజాబలంతోనే కళ్యాణదుర్గంలో విజయాన్ని సాధిస్తామన్నారు. అన్ని వర్గాల ప్రజలు టీడీపీపై ఆదరణ చూపిస్తూ పార్టీని గెలిపిస్తామని ముక్తకంఠంతో వెలుగెత్తి చాటుతున్నారన్నారు. వైసీపీ నాయకులు ఎన్ని కుట్రలు, కుయుక్తులు పన్నినా వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని ధీమావ్యక్తం చేశారు. న్యాయవాదులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తాం

కుందుర్పి: అభివృద్ధి ఏమిటో ప్రజలకు చూపిస్తామని అమిలినేని కుమార్తె చరిత, కోడలు ఇషిత అన్నారు. మండలంలో వారు ఇంటింటికి తిరుగుతూ ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని గెలిపించాలని ప్రచారం చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాల్లో అన్ని విధాల అభివృద్ధి చేస్తామన్నారు. కన్వీనర్ ధనుంజయ, మాజీ జడ్పీటీసీ మల్లికార్జున, మాజీ ఎంపీపీ దీనమ్మ, పెద్ద నరసింహప్ప, మల్లికార్జున, రవి పాల్గొన్నారు.



టీడీపీ పార్టీలోకి చేరిన న్యాయవాదులతో అమిలినేని సురేంద్రబాబు

ఖురాన్‌పై ప్రమాణం చేస్తావా..?

● ఎమ్మెల్యే వైవీఆర్‌కు గుమ్మనూరు సవాల్

పామిడి, ఏప్రిల్ 26: నియోజకవర్గంలో ఈ ఐదేళ్లలో ఏ ఒక్క ముస్లిం మైనార్టీ కుటుంబానికి ఏ రకంగానూ ద్రోహం తలపెట్టలేదని గుంతకల్లు ఎమ్మెల్యే వై వెంకటరామరెడ్డి ఏ దర్గాలోనైనా ఖురాన్‌పై ప్రమాణం చేస్తావా అని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరాం సవాల్ విసిరారు. పట్టణంలోని తిరుమల ఫంక్షన్ హాలులో శుక్రవారం జేసీ పవన్ రెడ్డి నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి అనంత పార్లమెంటు కూటమి అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, డాక్టర్స్ సెల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ పత్తి హిమబిందు, బీజేపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కిరణ్ గౌడ్, జనసేన జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ హాజరయ్యారు. గుమ్మనూరు మాట్లాడుతూ.. పట్టణంలో మైనార్టీలందరూ వైసీపీలో చేరారని డప్పు కొట్టుకోవడం కాదన్నారు. గుంతకల్లు, గుత్తి పట్టణంలోని ఎన్నో ముస్లిం కుటుంబాలకు అన్యాయం చేశావని ఆరోపించారు. ముస్లింలకు చెందిన ప్లాట్లు తన కుమార్తె, అల్లుడు పేరుపై ఉన్నాయన్నారు. అలాగే గుత్తిలో కొందరు ముస్లిం మైనార్టీలపై అక్రమ కేసులు పెట్టించి వేధించాడని మండిపడ్డారు. అంబికా మాట్లాడుతూ... గుంతకల్లు ఎమ్మెల్యే ధనార్జనే ధ్యేయంగా పాలించారన్నారు. టీడీపీ హయాంలో గుత్తి, పామిడి పట్టణాలు, గ్రామీణ ప్రాంత ప్రజలకు శాశ్వత తాగునీటి పరిష్కారం కోసం దాదాపు రూ.127కోట్లతో తాగునీటి ప్రాజెక్టును తీసుకువస్తే దానిని ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. జేసీ పవన్ రెడ్డి మాట్లాడుతూ... పార్లమెంట్ పరిధిలో సుమారు 250 వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేశామన్నారు. వైసీపీ ప్రభుత్వం కొన్ని ప్లాంట్లను మూసి వేసిందన్నారు. యాదవ సామాజిక వర్గానికి ఏ పార్టీ గుర్తించని విధంగా టీడీపీ జిల్లా అధ్యక్ష పదవిని వెంకటశివుడు యాదవ్‌కు కేటాయించిందన్నారు.



రోడ్‌షోలో మాట్లాడుతున్న జయరాం



మాట్లాడుతున్న గుమ్మనూరు, చిత్రంలో అంబికా, జేసీ పవన్‌రెడ్డి

వైసీపీ పతనంతోనే ప్రశాంతత: వైసీపీ పతనంతోనే రాష్ట్రంలో ప్రశాంతత సాధ్యపడుతుందని గుమ్మనూరు జయరాం అన్నారు. పట్టణంలోని ఎద్దులపల్లిరోడ్డు, బీసీసీ రోడ్డు, మెయిన్ బజార్, పామిడమ్మ వీధి, కాగితాల వీధి, ఉట్లమాను వీధి, పోతురాజు కట్ట మీదుగా రోడ్డు షో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ... పట్టణంలోని ప్రజలకు, వ్యాపారులకు అండగా ఉంటానని అభయమిచ్చారు.

టీడీపీ అభ్యర్థిని గెలపించండి

గుంతకల్లుటౌన్: టీడీపీ అభ్యర్థి గుమ్మనూరు జయరాంను అత్యధిక మెజార్టీతో గెలపించాలని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. పట్టణంలోని 23, 24వ వార్డులో ఏరూరు శ్రీనివాసులు, హనమంతు ఆధ్వర్యంలో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. గుమ్మనూరు నారాయణస్వామి పాల్గొని ఇంటింటికి వెళ్లి టీడీపీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఆర్ పవన్‌కుమార్ గౌడ్, బండారుఆనంద్, తలారిమస్తానప్ప, హనమంతు, ఆమ్లెట్‌మస్తాన్‌యాదవ్, రామన్నచౌదరి, గుజరిమహ్మద్‌ఖాజా, అంజి, శివన్న, వాల్మీకి రాము పాల్గొన్నారు.


మాజీ ఎమ్మెల్యేను కలిసిన శ్రావణిశ్రీ



శ్రావణిశ్రీతో మాట్లాడుతున్న గుత్తా వెంకటనాయుడు

పుట్లూరు, ఏప్రిల్ 26: మండలంలోని ఓబులాపురం గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్యే గుత్తా వెంకటనాయుడును టీడీపీ అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలోని రాజకీయాలపై ఆయనతో చర్చించారు. అనంతరం టీడీపీ నాయకులు శ్రీనివాసులునాయుడు గృహప్రవేశానికి ఆమె హాజరయ్యారు. ఆమె వెంట సత్యనారాయణరెడ్డి, శ్యామ్, గిరిరెడ్డి ఉన్నారు.

బచ్చన్న కల్లేశ్వరస్వామి ఆలయ జీర్ణోద్ధరణ



కొలువుదీరిన నూతన విగ్రహాలు

కణేకల్లు, ఏప్రిల్ 26: మండలంలోని హనకనహాళ్ గ్రామంలో నూతనంగా నిర్మించిన బచ్చన్న కల్లేశ్వర, మలెమ్మ, వసికేరప్ప నూతన ఆలయ జీర్ణోద్ధరణ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మూడురోజుల పాటు గణపతిపూజ, గోపూజ, రుద్రాభిషేకం తదితర కార్యక్రమాలు నిర్వహించి శుక్రవారం ఉదయం ఆలయంపై కలశ ప్రతిష్ఠ జరిపి ఆలయాలలో విగ్రహాలను కూడా ప్రతిష్ఠింపజేశారు. కార్యక్రమానికి అర్చకులు మృత్యుంజయస్వామి, మురళీకృష్ణ శర్మ, వేణుగోపాలశాస్త్రి విశేషపూజలు నిర్వహించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

తాడిపత్రి టౌన్, ఏప్రిల్ 26: మండలంలోని చుక్కలూరు క్రాస్ వద్ద శుక్రవారం రాత్రి లారీ ఆటోను ఢీకొన్న సంఘటనలో సాయిచరణ్(19) అనే యువకుడు మృతిచెందాడు. చుక్కలూరు గ్రామానికి చెందిన మురళి, రమాదేవి దంపతుల కుమారుడు సాయిచరణ్ లారీ క్లీనర్‌గా పనిచేసేవాడు. పని నిమిత్తం తాడిపత్రికి వచ్చి తిరిగి గ్రామానికి ఆటోలో వెళుతుండగా ఆటోను లారీ ఢీకొట్టడంతో సాయిచరణ్ అక్కడికక్కడే మృతిచెందాడు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

గుండెపోటుతో టీడీపీ కార్యకర్త మృతి

కళ్యాణదుర్గం, ఏప్రిల్ 26: మున్సిపల్ పరిధిలోని దొడగట్ట గ్రామంలో టీడీపీ కార్యకర్త పూజారి బసిరెడ్డి గుండెపోటుతో మృతి చెందిన సంఘటన శుక్రవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న అమిలినేని సురేంద్రబాబు మేనల్లుడు అవినాష్ పూజారి బసిరెడ్డి మృతదేహానికి పూలమలలు వేసి నివాళులర్పించారు. ఆయన మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటని అన్నారు. పార్టీ మీ కుటుంబానికి ఎల్లవేళలా అండగా వుంటుందని, అధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు.

దాడి కేసులో నిందితుడికి ఏడాది జైలు శిక్ష

గుత్తి, ఏప్రిల్ 26: ఓ మహిళను కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన కేసులో గుంతకల్లుకు చెందిన షేక్ బాబాఫకృద్దీన్‌కు ఏడాది జైలు, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ స్థానిక సీనియర్ అసిస్టెంట్ సెషన్స్ కోర్టు న్యాయాధికారి కాశీవిశ్వనాథ్ ఆచారి తీర్పు వెల్లడించారు. 2018 డిసెంబర్ 15న గుంతకల్లు పట్టణానికి చెందిన బోయ హేమలతను షేక్ బాబాఫకృద్దీన్ కత్తితో పొడిచాడు. సంఘటనపై టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఏపీపీగా రామ్‌నాయక్ తీర్పు వాదించారు.

అభివృద్ధి చేసేవారికి ఓటు వేయండి: అశ్మిత్‌రెడ్డి

యాడికి, ఏప్రిల్ 26: గ్రామాలను అభివృద్ధిచేసే వారికి ఎన్నికల్లో ఓటు వేయాలని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి జేసీ అశ్మిత్‌రెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని రామరాజుపల్లి, తూట్రాళ్లపల్లి గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిశారు. ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో గ్రామాల్లో తాగునీటికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తనను గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తానని అన్నారు. జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి కదిరి శ్రీకాంత్‌రెడ్డి, బీజేపీ నాయకుడు రంగనాథ్, టీడీపీ మండల కన్వీనర్ రుద్రమనాయుడు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, నాయకులు పరిమి చరణ్, శ్యాంసుందర్, నాగరాజుగౌడ్, సురేష్, రమేష్, బాబు, హరి, చలమారెడ్డి, రవికుమార్‌రెడ్డి, సుధాకర్, శ్రీహరి పాల్గొన్నారు.

అభివృద్ధి చేసుకుందాం.. కలిసి రండి

యాడికి: ఆర్యవైశ్యులు ఎంతో సౌమ్యులని, గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవడానికి కలిసి రావాలని మాజీ ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం యాడికిలో ఆయన విస్తృతంగా పర్యటించారు. కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయన్నారు. వీటిని చక్కదిద్దుకోవడానికి అంతా కలిసికట్టుగా ముందుకు వచ్చి టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి జేసీ అశ్మిత్‌రెడ్డి గెలుపునకు సహకరించాలని కోరారు. సమావేశంలో ఆర్యవైశ్యులు మద్దాల సుబ్రహ్మణ్యం, చంద్రశేఖర్‌గుప్త, దేవిశెట్టి బ్రదర్స్, తొమ్మాంద్రు చంద్ర తదితరులు పాల్గొన్నారు. జానపాటి రాజు, కేశవ, మాబు సాబ్ తదితర గ్రామస్థుల ఇళ్లవద్దకు వెళ్లి కూటమి అభ్యర్థి గెలుపుకు సహకరించాలని కోరారు. రాయలచెరువులో పారిశ్రామిక వేత్త సీవీ రమణారెడ్డిని ఇంటి వద్దకు వెళ్లి కలిశారు.



మాట్లాడుతున్న జేసీ దివాకర్‌రెడ్డి



తూట్రాళ్లపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న జేసీ అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రిటౌన్: మండలంలోని కొనుగుంటపల్లి, కొట్టాలపల్లి, దిగువపల్లి, ఎగువపల్లి గ్రామాల్లో శుక్రవారం మాజీ ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి పర్యటించారు. సైకిల్ గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యే అభ్యర్థి జేసీ అశ్మిత్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణను గెలిపించాలని ప్రజలను కోరారు.

సైకిల్‌గుర్తుకు ఓటువేసి గెలిపించండి: సైకిల్ గుర్తుకు ఓటువేసి కూటమి అభ్యర్థి జేసీ అశ్మిత్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన మేనల్లుడు గుణపాటి విరాజ్‌రెడ్డి ప్రజలను కోరారు. శుక్రవారం పట్టణంలోని పాలస్టోర్, మెయిన్‌బజారు ప్రాంతాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీని గెలిపిస్తే మహిళలకు ఉచిత ప్రయాణం

● కూటమి అభ్యర్థి కాలవ



రోడ్‌షోలో ప్రజలకు నమస్కరిస్తున్న కాలవ

బొమ్మనహాళ్, ఏప్రిల్ 26: టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం హామీని అమలు చేస్తామని ఎమ్మెల్యే అభ్యర్థి కాలవ శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం మైలాపురం, కొళగానహళ్లి, లింగదహాళ్, రంగాపురం క్యాంప్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్‌షో ని ర్వహించారు. ఆయనకు అడుగడుగునా ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ టీడీపీ సూపర్‌సిక్స్ పథకాలను అమలు చేస్తుందని వివరించారు. జగన్‌రెడ్డి పాలనలో నిత్యావసర సరుకుల ధరలు, విద్యుత్, బస్సు చార్జీలు పెంచి ప్రజల నడ్డివిరిచారని విమర్శించారు.

వలంటీర్ రాజీనామా: ఉద్దేహాళ్ గ్రామానికి చెందిన హేమంత్ కుమార్ రెడ్డి అనే వలంటీర్ తన పదవికి రాజీనామా చేసి శుక్రవారం కాలవ శ్రీనివాసులు సమక్షంలో టీడీపీలోకి చేరారు. రంగాపురం విచ్చేసిన సందర్భంగా రాత్రి ఆయనను కలసి పార్టీలో చేరారు. లక్ష్మీరెడ్డి, నవీన్, సంగప్ప, సైకిల్ షాపు హనుమంతు, భరత్, తదితరులు వున్నారు.

కాలవ గౌతమి ప్రచారం

కణేకల్లు: రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ టీడీపీకి మద్దతు పలకాలని కాలవ శ్రీనివాసులు కుమార్తె కాలవ గౌతమి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆమె యర్రగుంట గ్రామంలో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

కాలవ భరత్ ఆధ్వర్యంలో..

గుమ్మఘట్ట: జగన్ పాలనపై ఐదేళ్లుగా ప్రజలు విసిగి వేసారి పోయారని వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి టీడీపీని గెలిపించాలని కాలవ శ్రీనివాసులు తనయుడు కాలవ భరత్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన గౌనికుంట, పూలకుంట గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టీడీపీ సూపర్‌సిక్స్ పథకాలను గడప గడపకు వెళ్లి వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు సైకిల్ గుర్తుకు ఓటు వేసి అఖండమైన మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.

టీడీపీలో భారీగా చేరికలు

రాయదుర్గంరూరల్: టీ వీరాపురం గ్రామంలో శుక్రవారం బొమ్మంత రాజులు, సన్నప్పల ఆధ్వర్యంలో రాజు, గంగాధర్, ప్రభాకర్, సుంకప్ప, శిరిగేదొడ్డి రాజుతో పాటు 30 కుటుంబాలు, నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తిప్పేస్వామి, బొజ్జప్ప, వెంకటేశులుతో మరికొందరు 10 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలోకి చేరాయి. కాలవ శ్రీనివాసులు వారికి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

70 దళిత కుటుంబాల చేరిక



పార్టీలో చేరిన దళిత కుటుంబాలు

రాయదుర్గం: డీ.హీరేహాళ్ మండలం మురడి గ్రా మానికి చెందిన 70 దళిత కుటుంబాలు శుక్రవారం కాంగ్రెస్ పార్టీని వీడి టీడీపీలో చేరాయి. కాలవ శ్రీనివాసులు నివాసంలో గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ పరమేశ్వరప్ప, చిక్కణ్ణ, కుమారస్వామి, గొల్లప్ప, హనుమంత, సోమశేఖర, రమేష్, కొల్లారప్ప, నరసింహ, అంజిలతో పాటు పలువురు పార్టీలో చేరడంతో ఆయన కండువాలు వేసి ఆహ్వానించారు.

మూడు నామినేషన్ల తిరస్కరణ

గుంతకల్లు, ఏప్రిల్ 26: స్థానిక ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన నామినేషన్ల పరిశీలనలో ముగ్గురి నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. టీడీపీ తరపున నామినేషన్ వేసిన గుమ్మనూరు ఈశ్వర్, గుమ్మనూరు నారాయణ స్వామి, వైసీపీ నుంచి వై శారద బీఫారాలను సమర్పించకపోవడంతో ఆర్‌ఓ తిరస్కరించారు. టీడీపీ గుమ్మనూరు పీ జయరాం, వైసీపీ వెంకట రామిరెడ్డి నామినేషన్లు ఆమోదం పొందాయి. ఏడుగురు పార్టీల అభ్యర్థులు, పదిమంది ఇండిపెండెంట్ల నామినేషన్లు ఆమోదం పొందాయి.

ఉరవకొండ: పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఆర్వో, జేసీ కేతన్‌గార్గ్ నామినేషన్ల పరిశీలన ప్రక్రియను పూర్తి చేశారు. నియోజకవర్గంలో 16 మంది 37 నామినేషన్లు వేయగా అందులో ఐదు తిరస్కరించారు. ఇక్కడ 11 మంది అభ్యర్థులవి సక్రమంగా ఉన్నట్లు నిర్ధారించారు. స్వతంత్ర అభ్యర్థులు బాల రామాంజినేయులు, హనుమంతు రెడ్డి నామినేషన్ పత్రాలలో ఓటరుకు సంబంధించిన వివరాలు సరిగా లేకపోవడం వల్ల అధికారులు తిరస్కరించారు.

ఎస్కేపీ డిగ్రీ కళాశాలకు అటానమస్ హోదా



అటానమస్ హోదా మంజూరు పత్రాన్ని చూపుతున్న ప్రిన్సిపల్

గుంతకల్లుటౌన్, ఏప్రిల్ 26: పట్టణంలోని ఎస్కేపీ డిగ్రీ క ళాశాలకు అటానమస్ హోదా వచ్చిందని ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మ య్య తెలిపారు. స్థానిక కళాశాలలో శుక్రవారం అభినందన సభను ఏ ర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ అటానమస్ హోదాతో పది సంవత్సరాల పాటు విద్యార్థులకు మెరుగైన విద్య, ఉన్నత ప్రమాణాలను పాటిస్తూ మరింత ప్రగతిని సాధిస్తామన్నారు. విద్యార్థినుల హాస్టల్ ఇర్మాణానికి ఉన్నత విద్యాకమిషన్ పోలా భాస్కర్ తమ కళాశాలను ఎంపిక చేశారన్నారు.

తాగునీటి సమస్యపై సర్పంచ్ ఆగ్రహం

కణేకల్లు, ఏప్రిల్ 26: మండలంలోని హనుమాపురం గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించకపోవడంపై హనుమాపురం సర్పంచ్ జయరాంచౌదరి అధికారులపై మండిపడ్డారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ గూడెన్న ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో కేవలం తాగునీటి సమస్యను మాత్రమే సమావేశం నిర్వహించారు. ఎంపీపీ సంధ్య ఎంఈఓ లక్ష్మణ్ణ, సర్పంచ్ రుద్రముని, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలం ఆక్రమణపై చర్యలు తీసుకోండి

రాయదుర్గంరూరల్, ఏప్రిల్ 26: ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఏపీ ఎన్‌జీఓ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ డి మాండ్ చేశారు. శుక్రవారం మున్సిపల్ కమిషనర్ కు ఆయన వినతిపత్రం అందించారు. పట్టణంలో ని రైల్వేస్టేషన్ రోడ్డులో ప్రభుత్వానికి చెందిన సర్వేనంబర్ 25సీలో కొంతమంది వ్యక్తులు మున్సిపల్, రెవెన్యూ అనుమతి లేకుండా స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాన్ని చేపడుతున్నారని, ఏపీఎన్‌జీఓ భవనానికి చెందిన స్థలంలో కొంత ఆక్రమించి మెట్లు ఏర్పాటు చేస్తున్నారన్నారు.

ఓటుహక్కును వినియోగించుకోండి

బొమ్మనహాళ్, ఏప్రిల్ 26: స్వేచ్ఛగా ఓటుహక్కును వినియోగించుకోవాలని రాయదుర్గం సీఐ ప్రసాద్ సూచించారు. శుక్రవారం మండల మండల కేంద్రంతో పాటు గోవిందవాడ, దర్గాహోన్నూరు గ్రామాలలో కేంద్ర సాయుధ బలగాలతో కవాతు నిర్వహించారు. బొమ్మనహాళ్ ఎస్ఐ శ్రీనివాసులు, హెడ్ కానిస్టేబుల్ శ్రీన పాల్గొన్నారు.